వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్



VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23

visit: www.visakhasamacharam.com


# విశాఖ సమాచారమ్


మీ లక్ష్మీ దీపపు ఒత్తులు
కార్తీక దామోదర స్వామి కొరకు
ఆర్డర్ చేయండి
నేరుగా మీ ఇంటికే అందించ
బడతాయి
పువ్వు ఒత్తులు..కాడ
ఒత్తులు..365
ఒత్తులు..కమలం ఒత్తులు
9248547596 కశింకోట
Speed Post and APSRTC
DOOR DELIVERY....48 to
72 hours లో



RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 60 విశాఖపట్నం, 09 డిశెంబరు 2022 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00


## గుజరాత్‌లో బీజేపీ విజయ భేరీ



**గాంధీనగర్:** గుజరాత్ లో బీజేపీ మరోసారి విజయ డంకా మ్రోగించి వరుసగా అధికార పీఠాన్ని కైవసం చేసుకుంది. ఈ నెలలో జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో 182 స్థానాలకు గాను ఏకంగా.. 156 స్థానాల్లో బీజేపీ విజయం దక్కించుకుంది. కాంగ్రెస్ 17, ఆమాద్మి పార్టీ 5, ఇతరులు 4 స్థానాలను దక్కించుకున్నారు. అయితే.. ఇది బీజేపీ విజయమా? లేక.. అన్నీ తానై వ్యవహరించిన ప్రధాని నరేంద్ర మోడీ విజయమా? అంటే.. ఖచ్చితంగా మోడీదే విజయమని చెప్పాలి.ఈ నేపథ్యంలో బీజేపీ పలు రికార్డులను తన ఖాతాలో వేసుకుంది. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల చరిత్రలో ఎక్కువ సీట్లు సాధించిన పార్టీగా రికార్డు సృష్టించింది. గతంలో కాంగ్రెస్ పార్టీ తరపున మాధవ్ సింహ్ సోలంకి

(మిగతా 2లో)

## శ్రీ నూకాంబికను దర్శించుకున్న మంత్రి అమర్నాథ్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారిని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ గురువారం దర్శించుకున్నారు. మంత్రి అమర్నాథ్ ను ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారికి మంత్రి అమర్నాథ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

.అనంతరం ఆలయ బేడా మండపంలో అర్చకులు వేద మంత్రాలతో అమర్నాథ్ ను ఆశీర్వదించారు. వైకాపా నేత దాడి జయవీర్ మంత్రి అమర్నాథ్ శాలువతో సత్కరించారు . ఈ సందర్భంగా

(మిగతా 2లో)

## ఆక్వా రైతులను ఆదుకోండి

**న్యూఢిల్లీ:** వ్యవసాయ రంగం మాదిరిగానే ఆక్వా ఉత్పాదనలకు కనీస మద్దతు ధర, ఇన్‌పుట్ సబ్సిడీ కల్పించి ఆక్వా రైతులను ఆదుకోవాలని వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆక్వా ఉత్పాదన నిల్వలు వృథా కాకుండా స్టోరేజ సౌకర్యాలను మరింతగా మెరుగుపరచేందుకు చర్యలు తీసుకోవాలని రాజ్యసభలో గురువారం ప్రత్యేక ప్రస్తావన ద్వారా ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా దేశంలో ఆక్వా రైతాంగం ఎదుర్కొంటున్న సంక్షుభిత పరిస్థితులను ఆయన వివరించారు.

ప్రపంచ ఆక్వా కల్చర్ రంగంలో ఏటా 7 బిలియన్ డాలర్ల ఎగుమతులతో భారత్ రెండో స్థానంలో ఉంది. దేశంలో దాదాపు మూడు కోట్ల మంది పేదలకు జీవనాధారం కల్పిస్తున్న రంగంగా ఆక్వా కల్చర్ పరిశ్రమ ప్రాధాన్యతను సంతరించుకుంది. అయితే దురదృష్టవశాత్తు ఈ రంగం ఇటీవల కాలంలో తీవ్రమైన సంక్షోభంలో చిక్కుకుంది. విపరీతంగా పెరిగిన ఇన్‌పుట్ సరుకుల ధరలు, ఎగుమతుల్లో భారీగా క్షీణించిన ధరలు, ఆక్వా ఉత్పాదనలను పెద్దఎత్తున దిగుమతి చేసుకునే యూరప్, అమెరికాలో దిగుమతి సుంకాల పెంపు, ఉక్రెయిన్‌లో యుద్ధం కారణంగా అస్తవ్యస్తంగా మారిన సరఫరా వ్యవస్థ వంటి కారణాలతో భారత ఆక్వా రంగం దాదాపు 25 వేల కోట్ల రూపాయల నష్టాలలో కూరుకుపోయిందని విజయసాయి రెడ్డి తెలిపారు.

ఈ నేపథ్యంలో అమ్ముడుపోకుండా మిగిలిన ఆక్వా ఉత్పాదనల నిల్వలు గణనీయంగా పెరిగిపోయాయి. నిల్వ చేసేందుకు తగినన్ని కోల్డ్ స్టోరేజ సౌకర్యాలు లేవు. దీంతో చేతికొచ్చిన ఆక్వా పంట స్టోరేజ సౌకర్యం లేక కుళ్ళిపోయి రైతులకు భారీ నష్టాలను కలిగించింది. దురదృష్టవశాత్తు దేశ ఆక్వా రంగంలో అత్యధిక ఉత్పాదన, ఎగుమతులతో అగ్రగామి అయిన ఆంధ్రప్రదేశ్‌పై దీని ప్రభావం తీవ్రంగా ఉందని శ్రీ విజయసాయి రెడ్డి పేర్కొన్నారు.

ఆక్వాకల్చర్ రంగం ఇలాంటి సంక్షోభాల

(మిగతా 2లో)

## ఏయూను సందర్శించిన ఐర్లాండ్ సెనేటర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని ఐర్లాండ్ దేశ సెనేటర్ మాల్కం బైరన్‌తో కూడిన ప్రతినిధుల బృందం సందర్శించారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో ఏయూ అధికారులతో పాలక మండలి సమావేశ మందిరంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సెనేటర్ మాల్కం బైరన్ మాట్లాడుతూ విద్యా రంగంలో పెట్టుబడులు మంచి ఫలితాలను ఇస్తాయన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించడానికి ఏయూ చేస్తున్న కృషిని అభినందించారు. ఏయూతో కలసి పనిచేయడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. చారిత్రక ప్రాధాన్యత, ప్రాముఖ్యత కలిగిన ఏయూతో విభిన్న అంశాలలో కలసి పనిచేస్తామన్నారు.

ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రోత్సహిస్తున్న విధానాలను వివరించారు. నూతన విద్య విధానాన్ని అమలు చేస్తూ ఇంటర్న్‌షిప్ మిళితం చేస్తూ విద్యను అందించడం జరుగుతోందన్నారు. ఏయూలో అమెరికన్ కార్నర్, జపనీస్ సెంటర్‌లు ఇప్పటికే సేవలు అందిస్తున్నాయని,ఐర్యాండ్ సెంటర్ నెలకొల్పాలని ఆహ్వానించారు. స్టార్టప్, ఇంక్యుబేషన్ రంగాలను ప్రోత్సహిస్తున్నామన్నారు. బ్లెండెడ్ విధానంలో విద్యను అదించడం జరుగుతోందన్నారు. భవిష్యత్తులో ఆన్‌లైన్ విద్య విప్లవాత్మక మార్పులను తీసుకువస్తుందన్నారు.అమెరికా, యుకె, ఆస్ట్రేలియా విశ్వవిద్యాలయాలతో కలసి పనిచేస్తున్నామన్నరు. భవిష్యత్తులో ఐర్లాండ్ విశ్వవిద్యాలయాలతో సంయుక్తంగా కోర్సుల నిర్వహణ, పరిశోధన రంగాలలో పనిచేస్తామని వీసీ తెలిపారు. స్టార్టప్ రంగంలో అవసరమైన మార్గదర్శకం, తోడ్పాటును అందిస్తామన్నారు.

కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ప్రిన్సిపాల్స్ ఆచార్య పేరి శ్రీనివాస రావు, ఎస్.కె భట్టి, ఐర్లాండ్ ప్రతినిధి డేవిడ్ ఫాలెన్, అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఎం.జేమ్స్ స్టీఫెన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఏయూ తరపున ఐర్లాండ్ సెనేటర్‌ను సత్కరించారు.

## అనకాపల్లి జోన్‌లో మౌలిక వసతులు కల్పిస్తాం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జోన్‌లో మౌళిక వసతులు కల్పిస్తామని జివిఎంసి కమిషనర్ పి. రాజా బాబు తెలిపారు. గురువారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా అనకాపల్లి జోన్, 84వ వార్డు పరిధిలోని కొంపాక, అనకాపల్లి మెయిన్ రోడ్డు, మున్సిపల్ ఆఫీస్ పెరుగు శెట్టి వీధి తదితర ప్రాంతాలలో వార్డు కార్పొరేటర్ మాదంశెట్టి ధుశెట్టి చినతల్లి నీలబాబుతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అనకాపల్లి జోన్ లో మౌళిక వసతుల కల్పనకు ప్రాధా న్యత ఇస్తున్నట్లు తెలిపారు. వాటిలో పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్తు మొదలైనవి ప్రజలకు ఎటువంటి ఇబ్బం దులు లేకుండా చూడాలని జోనల కమిషనర్ ను ఆదేశించారు. వార్డులో ప్లాస్టిక్ అధికంగా ఉందని ప్లాస్టిక్ నిర్మూ లనకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ నిర్వహణలో పిన్ పాయింట్ వారీగా కార్మికులను సర్దుబాటు చేసి నిర్ణీత సమయానికే క్లాప్ వాహనాలు ఉండే విధంగా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనకాపల్లి మున్సిపల్ కార్పొరేషన్ లో డంపింగ్ యార్డ్ ను పరిశీలించి డంపింగ్ యార్డ్ ఇక్కడ ఉండడం మంచిది కాదని, అనకాపల్లి జిల్లా కలెక్టర్, ఆర్డీవో తో మాట్లాడి డంపింగ్ యార్డ్ కొరకు మూడు ఎకరాల స్థలం కావాలని అడిగామన్నారు. అనకాపల్లి కలెక్టర్ ఆర్డీవో స్పందించారని తెలిపారు. ప్రధాన వైద్యాధికారి, జోనల్ కమిషనర్ డంపింగ్ యార్డ్ వచ్చేంతవరకు అయా సంబంధిత అధికారులతో మాట్లాడాలని ఆదేశించారు. కొంపాకలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శిథిలావస్థలో ఉన్నందున దానికి మరమ్మత్తులు చేపట్టాలని ఆరోగ్య కేంద్రం ప్రక్కన ఉన్న ఖాళీ స్థలంలో కళ్యాణ మండపము,

(మిగతా 2లో)

## ఏపీపీఎస్సీ నిర్వహించే శాఖా పరీక్షలకు పక్కాగా ఏర్పాట్లు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో ఈనెల 9 నుంచి 14వ తేదీ వరకూ నిర్వహించనున్న డిపార్ట్మెంటల్ పరీక్షలకు పక్కాగా ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస మూర్తి ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబం ధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్వో మాట్లాడుతూ జిల్లాలో ఈ పరీక్షకు 7535 మంది ఉద్యోగులు హాజరు కానున్నట్లు తెలిపారు. వీరి కోసం 9 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడిం చారు. రోజుకు రెండు పూటలా పరీక్ష ఉంటుందని వివరించారు. అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు తప్పనిసరిగా తీసుకు రావాలని తెలిపారు. ఏపీపీఎస్సీ గైడ్లెన్సు లో పేర్కొన పుస్తకాలు తప్ప మిగతా పుస్తకాలను అనుమతించరాదన్నారు. పరీక్ష కేంద్రాలకు మొబైల్ ఫోన్లు, క్యాలిక్యులేటర్, స్మార్ట్ వాచెస్, ఇతర స్మార్ట్ పరికరాలను తీసుకురాకూడదని ఆయన తెలిపారు. విభిన్న ప్రతిభావం తులు స్క్రాయిబ్ వినియోగించినట్లైతే అదనపు సమయం కేటాయిస్తున్నట్లు తెలిపారు . అభ్యర్థులను క్షుణ్ణంగా తని ఖీ చేసిన తర్వాతే పరీక్షా కేంద్రంలోనికి అనుమతించాలని చీఫ్ సూపరింటెం డెంట్ లకు ఆదేశించారు. పరీక్ష సమ యానికి అరగంట ముందు కేంద్రాలకు అభ్యర్థులు హాజరుకావాలన్నారు. పరీక్ష నిర్వహించబడు రోజున విద్యుత్ సరఫ రాకు ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, పరీక్షా కేంద్రాల వద్ద వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని , త్రాగు నీరు వంటి సదుపాయాలు అందుబాటులో ఉంచాలని సంబంధిత శాఖలకు ఆదేశించారు. పరీక్షా కేంద్రానికి చేరుకునేలా అభ్యర్థుల అవసరాలను బట్టి బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ప్రశ్నాపత్రాలు చేరవేత మొదలుకొని పరీక్ష పూర్తయ్యాక బండిల్స్ ను ఏపీపీఎస్సీ కి చేరవేసే వరకు నిబం ధనలను అనుసరించి పనిచేయాలని లైజనింగ్ ఆఫీసర్లు, సూపరింటెండెంట్ లకు ఆయన సూచించారు. ఈ పరీక్షల నిర్వహణకు అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు.

(మిగతా 2లో)


ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ
వధూవరుల వివాహ పరిచయ వేదిక
తేదీ:25డిసెంబర్ 2022
ఉదయం 10గంటల నుండి.
వేదిక: శ్రీ కామాక్షి పీఠం, కృష్ణా రావు వీధి
కూచిమంచి వారి అగ్రహారం
అమలాపురం, కోనసీమ జిల్లా.
అన్ని వయసుల వారికి తగిన
సుమారు 500మంది వధూవరుల వివరములు కలవు.
ఒక సారి రిజిస్ట్రేషన్ చేయండి
వివాహం కుదిరేవరకు సేవలు పొందండి.
ఆరేళ్ళలో 1200 పైగా వివాహాలు జరిగిన
విజయవంతమైన వివాహ వేదిక
జనహిత మ్యాట్రిమొనీ, విశాఖపట్నం.
ఫోన్లు: అమలాపురం: 85558 06336 హరి.
విశాఖపట్నం: 9393949345,
కాకినాడ: 99494 13661 కె.బి.రామారావు &
7013128088.ఆర్.వి.టి. సత్యనారాయణ
వైజాగ్ ఆఫీస్: 7382962196
8054841293 కె.వి.శర్మ

## అపుస్మా వారి ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్షల గురించి అవగాహన సదస్సు



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు ఈనెల 10 న శనివారం నాడు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్(అపుస్మా ) విశాఖ జిల్లా యూనిట్ వారి ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఆంధ్ర విశ్వవిద్యాలయం కట్టమంచి రామలింగారెడ్డి కాన్వకేషన్ హాలు నందు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అవగాహన కార్యక్రమము జరుగుతుంది వివిధ సబ్జెక్టులపై సంబంధించిన రిసోర్స్ పర్సన్ చే పాఠ్యాంశములలోని వివిధ అంశాలపై ఉదయం 9:30గంటల నిముషాలు నుండి సాయంత్రం5:00గంటలవరకు సందేహాలను చేయడము జరుగుతుంది. ఈ సదా అవకాశాన్ని విశాఖ జిల్లాలోని అపుస్మా సంగం విద్యార్థిని విద్యార్థులు తప్పనిసరిగా ఉపయోగించుకుంటారని అపుస్మా రాష్ట్ర కోశాధికారి ఎం వి రావు,విశాఖ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాసరావు కార్యదర్శి ఎం వివి సత్యనారాయణ కోశాధికారి డి. శేషగిరిరావు ఒక ప్రకటనలో కోరారు.

## గిడ్డంగులు,ఎం.ఎల్.ఎస్ పాయింట్లను తనిఖీ చేసిన బృందం



**పార్వతీపురం/సీతంపేట, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో రైస్ బఫర్ గొడౌన్లు, ఎం.ఎల్.ఎస్ పాయింట్లను ప్రత్యేక బృందం తనిఖీలు నిర్వహించారు. గురువారం భామిని, సీతంపేట మండలాల్లో విజిలెన్స్ డెప్యూటీ కలెక్టర్ , పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్, జిల్లా సరఫరా అధికారి, క్వాలిటీ కంట్రోల్ మేనేజర్ సంయుక్తంగా తనిఖీలను నిర్వహించారు. ఇప్పటికే పార్వతీపురం, సూరంపేట లలో తనిఖీలు నిర్వహించారు. రైస్ బఫర్ గొడౌన్లు, ఎం.ఎల్.ఎస్ పాయింట్ల పరిస్థితులపై కమిటీ తనిఖీ నిర్వహించి పౌర సరఫరాల శాఖ కమీషనర్ కు నివేదికలను అందిస్తుందని విజిలెన్స్ డిప్యూటీ కలక్టర్ తెలిపారు. గిడ్డంగులలో పరిశుభ్రత అవసరమని కమిటీ అభిప్రాయం వ్యక్తం చేశారు. బియ్యం నిల్వలు,రికార్డుల పరిశీలన చేయడం జరిగిందని వాటి నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ బృందంలో విజిలెన్స్ డెప్యూటీ కలెక్టర్ బి.నారదముని, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.డి.నాయక్, జిల్లా సరఫరా అధికారి కె.వి.ఎల్.ఎన్.మూర్తి, ఎఫ్.సి.ఐ క్వాలిటీ కంట్రోల్ మేనేజర్ ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# మ్యుటేషన్ల పనులు వేగవంతం చేయాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జగనన్న శాశ్వత భూహక్కు, మరియు భూ రక్ష ( రి సర్వే) లో భాగంగా మ్యుటేషన్ల పనులు వేగవంతం చేయాలని సిసిఎల్ఎ కమీషనర్ సాయి ప్రసాద్ ఆదేశించారు. జగనన్న శాశ్వత భూహక్కు, మరియు భూ రక్ష ( రి సర్వే) ప్రగతిపై వివిధ జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో విజయవాడ నుంచి గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా భూపరిపాలన కమీషనర్ సాయి ప్రసాద్ మాట్లాడుతూ మ్యుటేషన్లు, పట్టాలకు సంబంధించిన పనులు వేగవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు. పలు అంశాలపై ఆయన చర్చించారు. రీసర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సాంకేతిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవాలన్నారు. వివాదాలు లేని భూరికార్డుల రూపకల్పనకు ప్రభుత్వం ఆధునిక పరిజ్ఞానంతో భూసర్వే పనులను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి గడువులోపల రీసర్వే కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా నుండి కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున, జాయింట్ కలెక్టర్ కే.ఎస్. విశ్వనాథన్ , డీఆర్వో శ్రీనివాసమూర్తి , సర్వే విభాగం సహాయ సంచాలకులు ఆర్.విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో కాంగ్రెస్ కు నూకలున్నాయ్..ఆశల్లేని చోట అధికారం

**సిమ్లా:** ఏడాదికో రాష్ట్రం చేజారుతోంది. దేశవ్యాప్తంగానూ పట్టు జారుతోంది. పార్టీలో గ్రూపులు పెరుగుతున్నాయి.. ప్రజల్లో పరపతి తగ్గుతోంది.. ఇదీ కాంగ్రెస్ పరిస్థితి. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో దారుణంగా పరాభవం ఎదురైంది. కానీ ఆ పార్టీకి దేశంలో ఇంకా పట్టుంది. జనంలో ఆ పార్టీ పట్ల సానుకూలత ఉంది. దానిని అందిపుచ్చుకుంటే మళ్లీ వైభవం ఖాయం. ఎందుకీ మాటంటే హిమాచల్ ప్రదేశ్ లో అధికారం దక్కనుండడమే. గుజరాత్ వంటి పెద్ద రాష్ట్రంలో సాధ్యం కాని అధికారాన్ని హిమాచల్ లో సాధించింది. చిన్న రాష్ట్రమే అయినా ఈ ఫలితాన్ని కాదనలేం. ఇంతకూ గుజరాత్ లో ఎందుకు పోటీ ఇవ్వలేకపోయింది..? హిమాచల్ లో ఎలా సాధించింది..? అనేది చూస్తేదిశ లేదు దశ లేదు గుజరాత్ కాంగ్రెస్ హిమాచల్ కాంగ్రెస్ రెండూ ఒకటేనా? అంటే ఒకటే అనేంతగా ఆశ్చర్యంగా ఉన్నాయి ఫలితాలు. గుజరాత్ లో దశ దిశ లేని వైఖరితో ఆ పార్టీ దారుణ పరాజయాన్ని మూటగట్టుకుంది. ప్రచారానికి ఎవరు వెళ్తున్నారో..? అసలు ప్రచారం చేస్తున్నారో లేదో తెలియని పరిస్థితి. అదే సమయంలో స్ఫూర్తిదాయక ఫోకస్డ ప్రచారంతో హిమాచల్ ను వశం చేసుకుంది. గుజరాత్ లో ఎవరూ బాధ్యత తీసుకోలేదు. కానీ హిమాచల్ లో దీనికి పూర్తి భిన్నంగా సాగింది.ఆప్ ఉన్నా ఫలితం సాధించింది..ఈ ఎన్నికల్లో గుజరాత్ లో కాంగ్రెస్ ఓట్లు 25 శాతంలోపునకు పడిపోయాయి. వాస్తవానికి ఆమ్ ఆద్మీ పార్టీ రాకతోనే గుజరాత్ లో కాంగ్రెస్ కు గడ్డు కాలం మొదలైందని భావించారు. అది నిజమైంది. కానీ గుర్తుపెట్టుకోవాల్సింది ఏమంటే హిమాచల్ లోనూ ఆప్ పోటీచేసింది. కానీ అక్కడ కాంగ్రెస్ గెలవబోతోంది. అంటే దీనర్థం కాంగ్రెస్ నాయకులు చొరవ చూపిన చోట పార్టీ బలంగా నిలిచింది. చేతులెత్తేసిన చోట కునారిల్లిపోయింది. చిత్రమేమంటే గుజరాత్ లో కాంగ్రెస్ ను చావుదెబ్బ కొట్టిన ఆప్.. ఢిల్లీకి దగ్గరగా ఉండే హిమాచల్ లో మాత్రం బోణీ కూడా కొట్టలేకపోయింది.ఐదేళ్ల కిందట ఊపు నేడేది? 2017 ఎన్నికల్లో గుజరాత్ లో కాంగ్రెస్ ప్రచారాన్ని హోరెత్తించింది. అగ్ర నేత సోనియా గాంధీ నాటి పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఆ ఎన్నికలను ప్రధాని మోదీతో వ్యక్తిగత పోటీ అన్నంత స్థాయిలో తీసుకున్నారు. నాడు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా గుజరాత్ ఇన్ చార్జిగా ఉన్న అశోక్ గెహ్లాత్ కాంగ్రెస్ కు మెదడు లాంటి అహ్మద్ పటేల్ ఆయనకు అండగా నిలిచారు. దీంతోనే గెలవగలం అనే ఆత్మవిశ్వాసంతో పోరాడింది. చివరకు 77 సీట్లను సాధించింది. బీజేపీని 99 సీట్లకు పరిమితం చేసింది. కానీ ఇప్పుడు అహ్మద్ పటేల్ భౌతికంగా లేరు. గెహ్లాత్ రాజస్థాన్ సీఎంగా అక్కడి అసమ్మతితోనే సతమతం అవుతున్నారు. వీటికితోడు కాంగ్రెస్ కు సహజమైన వర్గ విభేదాలు సరేసరి. దీంతో చిత్తశుద్ధి లోపించింది. ఎన్నికల ప్రారంభ దశలోనే "కాంగ్రెస్ బీజేపీని ఢీకొట్టలేదు" అనే ఫీలర్ గుజరాత్ ప్రజలకు వెళ్లింది. గుజరాత్ ఎన్నికల ప్రధాన పరిశీలకుడిగా ఈసారీ గెహ్లాత్ ను నమ్ముకున్నా.. ఆయన రాజస్థాన్ వ్యవహారాలతో పెద్దగా ప్రయత్నం చేయలేకపోయారు. జీపీసీసీ అధ్యక్షుడు నామమాత్రం గుజరాత్ కు అసలు పీసీసీ అధ్యక్షుడు ఉన్నారా.? అంటే ఉన్నారంటే ఉన్నారు. కానీ పోరాట పటిమ లేదు.. స్ఫూర్తిదాయక నాయకత్వం కరువు.. జగ్దీష్ ఠాకూర్ జీపీసీసీ చీఫ్. వెటరన్ అయిన ఈయన ఇంకా భరత్ సింగ్ సోలంకీ ఛాయ నుంచి బయటపడలేదు. ఇక సీనియర్లు అర్జున్ మోద్వాఢియా శక్తిసింగ్ గోహిల్ సిద్ధార్థ్ పటేల్ తమ క్షేమేర పోరాడినా వారిమధ్య సమన్వయం కరువైంది. ఈసారీ గెహ్లాత్ కు తోడు రాజస్థాన్ మాజీ మంత్రి రఘుశర్మను ఇన్ చార్జిగా నియమించారు. వీరిద్దరూ సన్నిహితులు. కానీ వారి మధ్యనే విభేదాలు వచ్చాయి. ఓ దశలో రఘు శర్మ నిధుల కోసం ఏఐసీసీని వేడుకోవాల్సి వచ్చింది. చెప్పుకుంటూ పోతే ఇంకా ఎన్నో కారణాలు.హిమాచల్ నాడిని పసిగట్టిన ప్రియాంక హిమాచల్ ప్రదేశ్ లో పార్టీకి అవకాశాలు ఉన్నాయని అగ్ర నేత ప్రియాంక గాంధీ ముందే పసిగట్టారు. పోరాడితే ఫలితం సాధించవచ్చని భావించారు. ఛత్తీస్ గఢ్ సీఎం భూపేష్ భగేల్ తో కలిసి పనిచేసి ఫలితం సాధించారు. యూపీ ఎన్నికల్లో ఈ ద్వయమే బాధ్యతలు తీసుకున్నా ఓటమి ఎదుర్కొంది. ఆ పరాభవాన్ని దిగమింగుతూ హిమాచల్ లో విజయ ఢంకా మోగించారు.అంశాలను గుర్తించి..హిమాచల్ లో ఏ అంశాలను లేవనెత్తితే బీజేపీని ఇబ్బంది పెట్టవచ్చో ముందే గుర్తించారు. అలాంటివే.. పాత పింఛను పునరుద్ధరణ నిరుద్యోగం అగ్నివీర్ కింద సైన్యంలో నియామకాలు ధరల పెరుగుదల. ఇక ప్రియాంక చాలా ర్యాలీల్లో పాల్గొన్నారు. భోఘల్ క్యాంప్ ఏర్పాటు చేసుకుని పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. టిక్కెట్ల పంపిణీలో ఎదురైన అడ్డంకులను సమర్థంగా అధిగమించారు. ఇదే సమయంలో ప్రజలను ఆకర్షించేలా లక్ష ఉద్యోగాలు మహిళలకు రూ.లక్షన్నర ఆర్థిక లబ్ధి పాత పింఛను పునరుద్ధరణ గురించి ప్రధానంగా ప్రస్తావిస్తూ ప్రజల్లోకి వెళ్లారు.విభేదాలున్నా ప్రభావం పడనీయకుండా హిమాచల్ కాంగ్రెస్ లోనూ విభేదాలున్నాయి. అక్కడి పీసీసీ చీఫ్ ప్రతిభా సింగ్ ఆమె కుమారుడు విక్రమాదిత్య పీసీసీ మాజీ చీఫ్ సుఖ్వీందర్ సింగ్ సుఖును కానీ ప్రతిపక్ష నేత ముఖేష్ అగ్నిహోత్రిని కానీ ఎన్నడూ ముఖతా చూడనే లేదు. వీరంతా సీఎం అభ్యర్థులే. కానీ వీరి మధ్య విభేదాల ప్రభావాన్ని కాంగ్రెస్ ఎన్నికలపై పడనీయలేదు. అందుకే అధికారం దక్కనుంది.

పంచాంగం
శుక్రవారం 09-12-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం హేమంత ఋతువు
మార్గశిర మాసం

తిథి : బ. పాడ్యమి ఉ. 11.26
నక్షత్రం : మృగశిర మ. 03.00
వర్జ్యం : రా. 12.17 . ల 02.03



సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.
బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.
సెల్ : 9440537607

## కాందమాల్ జిల్లా ఎన్‌కౌంటర్.. ఇద్దరు మహిళా మావోయిస్టులు మృతి



**ఒడిశా:** కాందమాల్ జిల్లా, మటకుప రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరిగింది. తాడికొల గ్రామ సమీపంలో పోలీసులు కూంబింగ్ నిర్వహిస్తుండగా.. పసిగట్టిన మావోయిస్టులు పోలీసులపై కాల్పులు జరిపారు. దీంతో బలగాలు ఎదురుకాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఇద్దరు మహిళా మావోయిస్టులు మృతి చెందగా మరికొందరు తప్పించుకున్నారు. మరణించినవారు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఏసీఎం కమల, మరో మహిళగా గుర్తించారు. ఆమె వివరాలు తెలియాల్సి ఉంది. సంఘటన ప్రదేశంలో మారణాయుధాలు, మావోయిస్టు సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పూర్తి సమాచారం అందవలసి ఉంది.

# శిక్షణతో ఉపాధికి నిచ్చెన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శిక్షణతోనే ఉపాధికి నిచ్చెనని జివిఎంసి కమిషనర్ పి రాజాబాబు పేర్కొన్నారు. గురువారం ఆయన ముడసర్లోవలోని హెచ్పిసీఎల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మంచి శిక్షణ ద్వారా ఉపాధితో పాటు ఉద్యోగ అవకాశాలు పొందవచ్చునని మారుతున్న కాలాన్నికనుగుణంగా మార్కెట్లో డిమాండ్ ను బట్టి వస్తువులను తయారు చేసి విక్రయించడం ద్వారా ఉపాధి పొందవచ్చు అని అన్నారు. ప్రస్తుతం ముడసర్లోవలోని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో 48 రకాల వృత్తులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఇందులో స్త్రీ, పురుషులు కూడా శిక్షణ పొందుతున్నారని వీరికి వేరు వేరు హాస్టల్ సదుపాయం కలదని కమిషనర్ వివరించారు. 2016 సంవత్సరం నుండి నిర్వహిస్తున్న ఈ శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందేందుకు నామమాత్రపు ఫీజు హెచ్పిసిఎల్ వారు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇందులో శిక్షణ పొందిన ఎంతోమంది స్వయం ఉపాధి పొందుతున్నారని పేర్కొన్నారు.

ఈ పర్యటనలో అదనప కమిషనర్లు వై శ్రీనివాసరావు, డాక్టర్ వి సన్యాసిరావు, డిసిఆర్ ఫణిరామ్, హెచ్పీసీఎల్ స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## (మొదటి పేజీ తరువాయిలు)

## గుజరాత్‌లో బీజేపీ విజయ భేరీ

ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 1985 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 149 స్థానాల్లో గెలిచి రికార్డు సృష్టించింది. ఇప్పుడు ఈ రికార్డు బద్దలు కానుంది. బీజేపీ ఖాతాలో ఈ రికార్డు చేరబోతోంది.అలాగే 1995లో తొలిసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ అప్పటి నుంచి ప్రతి అసెంబ్లీ ఎన్నికల్లోనూ సీట్ల సంఖ్యనూ పెంచుకుంటూ వస్తోంది. ఈ క్రమంలో 1995లో 121 1998లో 117 2002లో 127 2007లో 117 2012లో 115 2017లో 99 స్థానాల్లో విజయం సాధించింది. ఇప్పుడు 2022లో ఏకంగా 156 పైగా స్థానాలతో గెలుపొంది చరిత్ర సృష్టించింది.వాస్తవానికి 2002లో జరిగిన గోద్రా అల్లర్ల తర్వాత నుంచి బీజేపీ ఆధిక్యం తగ్గుతూ వచ్చింది. 2017 అసెంబ్లీ ఎన్నికల్లో 99 స్థానాలకే బీజేపీ పరిమితమైంది. ఈసారి కాంగ్రెస్కు తోడు ఆమ్ ఆద్మీ పార్టీ కూడా రంగంలో ఉండటంతో బీజేపీ గెలుపు కష్టమనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. అయితే పకడ్బందీ వ్యూహంతో కదిలిన కమల దళం ఎలాంటి సంచలనాలకు తావు ఇవ్వకుండా ఘనవిజయం సాధించింది.2002 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి అత్యధికంగా 127 స్థానాలు వచ్చాయి. ఇప్పుడు ఆ రికార్డును బద్దలుకొడుతూ 150కి పైగా స్థానాల్లో గెలుపు లక్ష్యంగా దూసుకు పోయింది.అలాగే గుజరాత్లో గత ఆరు పర్యాయాలుగా బీజేపీనే అధికారంలో ఉంది. ఇప్పుడు ఏడోసారి కూడా అధికారం సాధించింది. దీంతో మరో రికార్డును బీజేపీ తన ఖాతాలో వేసుకోనుంది.ఒక రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా ఏడోసారి ఒకే పార్టీ విజయం సాధించడం దేశంలో ఇది రెండోసారి మాత్రమే కావడం గమనార్హం. అంతకుముందు పశ్చిమ బెంగాల్ను సీపీఎం వరుసగా 34 ఏళ్ల పాటు (1977 నుంచి 2011 వరకు) పాలించింది. ఆ తర్వాత వరుసగా ఏడుసార్లు విజయం సాధించిన ఏకైక పార్టీగా బీజేపీ రికార్డు సాధించింది.ఎందుకంటే బీజేపీ ప్రచారం ప్రారంభం అయిన తర్వాత.. చాలా రోజులు ప్రధాని అసలు గుజరాత్లో ఏం జరుగుతోందనేది పరిశీలించి ఒక ప్లాన్ తయారు చేసుకున్నారు. ప్రచారంలో ఊపు ఉన్నా.. ప్రజల్లో ఎక్కడో ఏదో అసంతృప్తి కనిపించింది.వరుసగా ఉన్న ప్రభుత్వం పై సహజంగానే ఉండే వ్యతిరేకత ఎమ్మెల్యేల పనితీరు వంటివి కూడా.. బీజేపీ ప్రచారాలకు ప్రజలను దూరం చేసింది.ఇలాంటి సమయంలో మోడీ అప్పటి వరకు ప్రధానిగా ఉన్న షెడ్యూళ్లను చాలా వరకు కుదించేసుకున్నారు. అత్యంత ముఖ్యమైనవి అయితే.. తప్ప ఆయన ఆయా కార్యక్రమాలకు వెళ్లలేదు. అంటే.. మొత్తం ఫోకస్ అంతా కూడా.. గుజరాత్ పైనే మళ్లించారు. దాదాపు 30 సభలు 100 రోడ్ షోలలో ప్రధాని పాల్గొన్నారు. ప్రజలను ఆకట్టుకునేలా ప్రసంగాలను దంచికొట్టారు.అంతేకాదు.. "నన్ను చూడండి.. నాపై నమ్మకం ఉంచండి.. మోడీ మీవాడు.. మీ బిడ్డ.. ఈ గుజరాత్ను నేనే తయారుచేశా. బీజేపిని గెలిపించండి" అంటూ.. మోడీ చేసిన ప్రచారం సక్సెస్ అయింది. ఆయన అడుగు పెట్టిన చోట వేలాది ఓట్ల మెజారిటీ వస్తే.. ఆయన దూరంగా ఉన్ని నియోజకవర్గాల్లోనూ పార్టీ విజయం సాధించింది. ఎలా చూసుకున్నా.. గుజరాత్... బీజేపీదే అయినా.. ఇది మోడీ గెలుపు.. అనే టాక్ వినిపిస్తోంది.

## ఆక్వా రైతులను ఆదుకోండి

బారిన పడకుండా పటిష్ఠం చేయడంపైనే భారత నీలి విప్లవం భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. ఎగుమతుల ద్వారా బిలియన్ల డాలర్ల విదేశీ మారకద్రవ్యాన్ని ఆర్జిస్తూ లక్షలాది కుటుంబాలకు జీవనోపాధిని కల్పిస్తున్న ఆక్వా రంగం భవిష్యత్తు ఇప్పుడు ప్రమాదంలో పడింది. ఈ విపత్కర పరిస్థితులలో ప్రభుత్వం తక్షణమే ఆక్వా రైతాంగాన్నిఆదుకుని వారికి ఊరట కల్పించే చర్యలు చేపట్టాలి. అలాగే ఆక్వా ఉత్పాదనలను అధికంగా దిగుమతి చేసుకునే దేశాలతో సంప్రదింపులు జరిపి దిగుమతి సుంకాలను తగ్గించేలా, ఆక్వా దిగుమతులపై ఆంక్షలను సరళతరం చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని విజయసాయి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## శ్రీ నూకాంబికను దర్శించుకున్న మంత్రి అమర్నాథ్

ఆలయ అధికారులు తదితరులతో మంత్రి అమర్నాథ్ కాసేపు ముచ్చటించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్ జిల్లా వైస్ చైర్పర్సన్ బిశెట్టి వరాహ సత్యవతి, అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, వైకాపా అనకాపల్లి పట్టణ పార్టీ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు , 80 వార్డు ఇంచార్జ్ కొణతాల భాస్కర్, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శివ,జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి పలకరావి కొణతాల మురళీకృష్ణ 83వ వార్డు ఇంచార్జ్ జాజుల రమేష్ కసింకోట ఎంపీపీ కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు, గొల్లవిల్లి శ్రీనివాసరావు ,పాలమరశెట్టి మురళి పెతకంశెట్టి జగన్ మోహనరావు, సకల గోవిందు, ఆళ్ల నాగేశ్వరరావు మలసాల కిషోర్ మున్నూరు శీను గైపూర్ రాజు ఉగ్గిన అప్పారావు కొండూరు రవి బుద్ధ రాజు మనోజ్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి జోన్ లో మౌలిక వసతులు కల్పిస్తాం

కమ్యూనిటీ హాలు నిర్మించాలని, కాలువలు అనుసంధానం సరిగా లేనందున మురుగు రోడ్డుపై నిలుస్తుందని అందుకు కాలువలు అనుసంధానం చేయాలని, ప్రస్తుతం ఉన్న 5 కెఎంఎల్ వాటర్ ట్యాంకు ప్రజల దాహార్తిని తీర్చేందుకు సరిపోనందున 10కెఎంఎల్ ట్యాంకు ఏర్పాటు చేయాలని, ఎస్ సి, ఎస్ టి కోలనీలో మరో 10 కెఎంఎల్ వాటర్ ట్యాంక్ నిర్మించాలని, అలాగే రఘురామ కాలనీలో పార్కు నిర్మించాలని, చల్లపువానిపాలెంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని, లక్ష్మి నారయణ లే-అవుట్ లో రోడ్డు, పార్కు అభివృద్ధి చేయాలని, పెరుగు శెట్టి వీధి నుండి రైల్వే స్టేషన్ వెళ్లే రోడ్డు 50 అడుగుల రోడ్డుగా అభివృద్ధి చేయాలని స్థానిక కార్పొరేటర్ కమిషనర్ కు వినతి పత్రం అందించగా కమిషనర్ స్పందిస్తూ కొన్ని ఆమోదం పొంది పనులు జరుగుచున్నాయని, మరికొన్ని పనులు అంచలంచెలుగా అభివృద్ధి చేస్తామని కమిషనర్ బదులిచ్చారు.

ఈ కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్జి శాస్త్రి, జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, పర్యవేక్షక ఇంజనీరు రామ్మోహన్ రావు, కార్యనిర్వాహకా ఇంజనీర్ చిరంజీవి, డిడీహెచ్ ఎం దామోదరావు, ఎఎంఓహెచ్ రజని, టిపిఎస్ విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీపీఎస్సీ నిర్వహించే శాఖా పరీక్షలకు పక్కాగా ఏర్పాట్లు

అదేవిధంగా యూపీఎస్సీ నిర్వహించబోతున్న కంబైన్డ్ రిక్రూట్మెంట్ పోటీ పరీక్ష 11 వ తేదీన ఒకరోజు జరుగునని అన్నారు. ఈ పరీక్షకు జిల్లాలో 397 మంది అభ్యర్థులు హాజరు కానున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏపీపీఎస్సీ సెక్షన్ అధికారి ఎం .బాలరాజు , ఎగ్జామ్ సెల్ సూపరింటెండెంట్ మధుబాల , ఏపీపీఎస్సీ అధికారులు, జీవిఎంసి, పోలీస్, మెడికల్, ఈపిడిసిఎల్, ఆర్టీసీ, వివిధ కాలేజీల లైజనింగ్ ఆఫీసర్లు, రెవెన్యూ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

## విజయవాడ వైసీపీ సభకు బీసీలను బలవంతంగా తరలించారు: చంద్రబాబు

టీడీపీ అధినేత చంద్రబాబు వైసీపీ సర్కారుపై ధ్వజమెత్తారు. ఏపీకి సైకో పాలన వద్దు, సైకిల్ పాలనే ముద్దు అని పేర్కొన్నారు. జగన్ రెడ్డికి నాలుగేళ్ల తర్వాత బీసీలు గుర్తొచ్చారా? అని ప్రశ్నించారు. విజయవాడ వైసీపీ సభకు బీసీలను బలవంతంగా తీసుకొచ్చారని ఆరోపించారు. వైసీపీ సభకు రాకపోతే ప్రభుత్వ పథకాలు కట్ చేస్తామని బెదిరించారని మండిపడ్డారు.

అదే సమయంలో, టీడీపీ సభలకు జనం స్వచ్ఛందంగా తరలివస్తున్నారని చంద్రబాబు వెల్లడించారు. వైసీపీని బంగాళాఖాతంలో కలిపేందుకు జనం సిద్ధంగా ఉన్నారని తెలిపారు. జగన్ రెడ్డి తోకను త్వరలోనే కట్ చేస్తామని హెచ్చరించారు.

ఇక, ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ను ఎదుర్కోలేక సంగం డెయిరీపై అక్రమ కేసులు పెట్టారని చంద్రబాబు ఆరోపించారు. సీఎం జగన్ రెడ్డికి సంగం వద్దంట... అమూల్ ముద్దంట అని విమర్శించారు. సంగం రైతుల సంస్థ అని, అమూల్ గుజరాత్ సంస్థ అని చంద్రబాబు అన్నారు.

విశాఖ సమాచారమ్

శుక్రవారం 09-12-2022

## గోవు - గేదె పాలల్లోని తేడా

గేదె కు బురద అంటే చాలా ఇష్టం.

గోవు తన పేడ లో కూడా తను కూర్చోదు. గోవుకు స్వచ్ఛత అంటే చాలా ఇష్టం.

గేదెను 2kms దూరం తీసుకు వెళ్లి వదిలేస్తే.. ఇంటికి తిరిగి రాలేదు. దానికి జ్ఞాపక శక్తి జీరో.

ఆవు ను 5kms దూరం తీసుకు వెళ్లి వదిలేసినా, ఇంటి దారి మర్చిపోకుండా తిరిగి వచ్చేస్తుంది.

గోవు పాలల్లో స్మరణ శక్తి ఉంటుంది.

పది గేదెలను కట్టి, వాటి పిల్లలను విడిచిపెడితే ఒక్క పిల్ల కూడా దాని తల్లిని గుర్తించలేదు.

గాని ఆవు దూడ అలా కాదు, తన తల్లి కొన్ని వందల ఆవుల మధ్య లో ఉన్నా గుర్తించగలదు.

పాలను తీసేటప్పుడు గేదె తన పాలను మొత్తం ఇచ్చేస్తుంది.

గోవు తన పిల్ల కోసం పొదుగు లో కొంచం పాలను దాచిపెడుతుంది. అది పిల్ల త్రాగేటప్పుడు మాత్రమే వదులుతుంది. నాటు ఆవు పాలల్లో వాత్సల్య గుణం ఉంటుంది

గేదె ఎండ లేదా వేడిమి ని తట్టుకోలేదు.

ఆవు మే- జూన్ ఎండలను సైతం తట్టుకోగలదు.

గేదె పాలు భారీ గా ఉండి తొందరగా అరగవు. దాని వల్ల చలాకి తనం ఉండదు. పాలను తీసే సమయం లో దూడను యజమాని దానిని లేపుతాడు.

ఆవు దూడ తాడు ఇప్పడం చాలా కష్టం గా ఉంటుంది. పాలు తీసాక కూడ దూడను మనం కంట్రోల్ చేయలేము.

ఆవు వీపు పైన ఉండే "సూర్య కేతు నాడి" ఎండ లో ఉన్నప్పుడు జాగృతమై ఆవు లో బంగారు లవణాలు తయ్యారవుతాయి. ఈ నాడి సూర్యుడు, నక్షత్రాలు, చంద్రుడు మరియు విశ్వం నుండి "కాస్మిక్ ఎనర్జీ" ని గ్రహించు కుంటుంది. అందుకే ఆవు పాలకు రోగాలను హరించే శక్తి వస్తుంది. ఈ విశ్వం లో ఏ జీవికి ఇటువంటి శక్తి లేదు.

నిజానికి ఆవు పాలు వేడి చేయవు, చలువ చేస్తాయి. గేదె పాలు భారీ గా ఉండడం వల్ల, జీర్ణ పాలు వేడి చెయ్యడం వల్ల మనకి షుగర్ వస్తుంది. అలాగే షుగర్ ఉంటే తగ్గదు.

మనం అన్నింటిలోనూ ఫ్యాట్ కంటెంట్ చూస్తాము. రిఫైన్డ్ ఆయిల్ వల్ల మనకి కోలేస్ట్రోల్ తయ్యారవ్వదు అని టీవీ లో చూపిస్తే ఆ ఆయిల్ నే వాడతాము. ఫ్యాట్ తక్కువ ఉన్న పాలను వదిలి గేదె పాలల్లో ఎంత ఎక్కువ ఫ్యాట్ కంటెంట్ ఉంటే అంత ఎక్కువ డబ్బులు చెల్లించి మరీ ఇంటికి తెచ్చుకుంటాము.

గేదె పాలల్లో మూడో నాలుగో ఉండే పోషక తత్వాలు మనం పొయ్యి మీద పెట్టి కొంచం వేడి చెయ్యగానే ఆవిరైపోతాయి.

ఆవు పాలు ఎంత వేడి చేసి మరిగించి-మరిగించి కోవా లా చేసినా అందులో ఉండే పోషక తత్వాలు నశించవు.

## సాంప్రదాయ పరిశ్రమల పునరుత్పత్తి స్కీమ్ ఫండ్ పై చర్చించిన ఎంపీ సత్యవతి

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సాంప్రదాయ పరిశ్రమల పునరుత్పత్తి స్కీమ్ ఫండ్ (ఎస్ ఎఫ్ యు ఆర్ టి ఐ) బాపట్ల అగ్రో, ఫుడ్ ప్రాసెసింగ్ క్లస్టర్ యొక్క ప్రస్తుత స్థితి ని వివరించాలని అనకాపల్లి ఎంపీ డాక్టర్ భీసెట్టి వెంకట సత్యవతి గారు కోరారు. పార్లమెంట్ లో ఆమె మాట్లాడుతూ క్లస్టర్‌కు సంబంధించి ఆర్థిక సహాయం మరియు లబ్ధిదారుల వివరాలను తెలపాలన్నారు.

స్కేర్స్ కింద మార్కెట్, నైపుణ్యాలు మరియు ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యాలను పెంపొందించడానికి తీసుకుంటున్న చర్యల వివరాలను కోరారు. దీనికి మైక్రో, స్మాల్ మరియు మీడియం



ఎంటర్‌ప్రైజెస్ రాష్ట్ర మంత్రి భాను ప్రతాప్ సింగ్ వర్మ మాట్లాడుతూ బాపట్ల ఆగ్రో అండ్ ఫుడ్ ప్రాసెసింగ్ క్లస్టర్ 605 మంది లబ్ధిదారులకు మద్దతుగా రూ. 238.6 లక్షల భారత ప్రభుత్వ సహాయంతో మార్చి 2022లో ఆమోదించబడిందన్నారు. సి ఎఫ్ సి నిర్మాణం యంత్రాల సంస్థాపన కోసం టెండర్ ప్రక్రియ ప్రారంభించబడిందన్నారు.

పాఠశాలలు, కళాశాలలు, ఆన్‌లైన్ పోర్టల్‌లు, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు, ప్రత్యేక పరిశోధనా సంస్థల భాగస్వామ్యంతో, రైతులు మరియు అగ్రిప్రెన్యూర్‌ల కోసం మిల్లెట్ ఉత్పత్తులు, ప్యాకేజింగ్, బ్రాండింగ్ మొదలైన వాటి తయారీకి కూడా ప్రణాళిక చేయబడిందన్నారు. క్లస్టర్ ఫంక్షనల్ అయిన తర్వాత వివిధ ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగ వాటాదారుల భాగస్వామ్యంతో మరింత గా చేపడతామన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలో బీసీల బ్రతుకులు బుగ్గి పాలు

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జగన్ రెడ్డి ఓటమి భయంతో బీసీలు దూరం అవుతున్నారని సర్వే రిపోర్ట్ లు తెలుసుకుని బీసీ జయహో సభ నిర్వహించి బీసీలను మరోసారి అవమానించారని మాజీ శాసనమండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు వైసీపీ ప్రభుత్వం పై మండిపడ్డారు. గురువారం పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ రెడ్డి దుర్మార్గమైన ప్రజా కంటక పాలన రాష్ట్రములోని బీసీలు అత్యంత గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటున్నారని అన్ని ప్రధాన శాఖల్లోని రెడ్డి సామాజిక వర్గం వారితోనే నియామకాలు పూర్తి చేశారని ఉన్నత ఉద్యోగాలు పదవులు వారికే అంటగట్టాడని నాగ జగదీష్ అన్నారు. బీసీలు పట్ల మొసలు కన్నీరు కారుస్తూ బీసీల అభ్యున్నతికి పాటు పడుతున్నామని జయహో బీసీ సభ నిర్వహించడం ఎన్నికల భయం పట్టుకొని సభలు నిర్వహించడం ద్వారా తన భయాన్ని నిరూపించుకుంటున్నారని అన్నారు. స్థానిక సంస్థలు ఎన్నికల్లో బీసీలకు ఉండాల్సిన 34 శాతం రిజర్వేషన్లను 24 శాతానికి పరిమితం చేసి 16800మంది బీసీలకు పదవులు దక్కకుండా చేశారని అత్యంత వెనుకబడిన కులాలను సంచార జాతులను ఆర్థిక విద్య ఉద్యోగ అవకాశాలు లేకుండా సామాజిక రంగాల్లో అభివృద్ధి చేయవలసిన రాజ్యాంగ బాధ్యతలను జగన్ రెడ్డి ప్రభుత్వం విస్మరించినని తాను అన్ని వర్గాలకు కులాలకు ముఖ్యమంత్రి అన్న విషయం మర్చిపోయి ఓకే కులానికి ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తున్నారని నాగ జగదీష్ ఘాటుగా విమర్శించారు. బీసీలకు పది మంత్రి పదవులు ఇచ్చి మొత్తం బీసీల అందరికీ ఉద్ధరించామని ప్రచారం చేసుకోవడం బీసీ మంత్రులకు కూడా స్వేచ్ఛ గా వారి శాఖలో సొంతంగా నిర్ణయం తీసుకొని పరిస్థితి కూడా లేదని సకల శాఖ మంత్రి సజ్జల రామకృష్ణా రెడ్డ విజయసాయిరెడ్డి వై వి సుబ్బారెడ్డి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వీళ్ల ఆడమన్నట్లు ఆడే తోలుబొమ్మలుగా మిగిలిపోయారని నాగ జగదీష్ ఆవేదన వ్యక్తపరిచారు. పంచాయితీలో నిధులు దారి మళ్లించి సర్పంచులకు రాజ్యాధికారానికి దూరం చేశారని ఈరోజు రాష్ట్రంలో ఉన్న సొంత పార్టీ సర్పంచులు రాజీనామా కి సిద్ధపడ్డారని జగన్ మోహన్ రెడ్డికి ఇప్పటికైనా కనువిప్పు కలగాలని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 8600 కోట్లు విడుదల చేయాలని నాగ జగదీష్ డిమాండ్ చేశారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు బీసీలకు ఉన్నతమైన పదవుల్లో ఉన్నత స్థానం కల్పించి 36 కార్పొరేషన్లు 9 ఫెడరేషన్లు పెట్టి అన్ని కులాల వారికి వారి కుల వృత్తుల ఆధారంగా సబ్సిడీ రుణాలు ఇచ్చి ఆదుకున్నారని అలాగే ఆదరణ పథకం ద్వారా 124 కులవృత్తుల వారికి 964 కోట్లు విలువైన ఆధునికరం పనిముట్లను 341 రకాల పనిముట్లను 90 శాతానికి అందజేశారని అలాంటి పథకాన్ని రద్దు చేసి బీసీల నోట్లో మట్టి కొట్టలేదా అని నాగ జగదీష్ ప్రశ్నించారు. బీసీ యువత కోసం విద్యోన్నతి అంబేద్కర్ విద్య విదేశీ విద్య పథకాలను రద్దుచేసి బీసీలను విద్యకు దూరం చేయలేదా ఇసుక పాలసీను రద్దుచేసి 40 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు 32 రకాల పనులు చేసే వారికి పనులు లేకుండా చేసింది జగన్ రెడ్డి ప్రభుత్వమేనని నాగ జగదీష్ మండిపడ్డారు. ఇకనైనా నీ అరాచకం పాలన కట్టిపెట్టి ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి బీసీలకు ఇచ్చిన హామీలను అమల పరచాలని నాగ జగదీష్ డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు భీమరశెట్టి శ్రీనివాసరావు అనకాపల్లి జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి మల్ల లోవకృష్ణతదితరులు పాల్గొన్నారు.

## బ్యాట్మెంట్ కోర్టును ప్రారంభించిన నగర మేయర్

**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 13 వ వార్డు, ఆరిలోవ శ్రీకాంత్ నగర్ లో రామ్ కి స్పోర్ట్స్ ఇన్ బ్యాట్మెంట్ కోర్టును గురువారం ప్రారంభించారు. నీలపు దేవత ప్రసాద్ రెడ్డి, రామ్ కిరణ్ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా విశాఖ నగర పాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట్ కుమారి పాల్గొని ఆమె చేతుల మీదుగా ప్రారంభించారు. రామ్ కిరణ్, సూర్య ప్రకాష్ యువకులు స్పోర్ట్స్ ను అభివృద్ధి చేయాలనే దృఢ సంకల్పంతో ఈ కోర్టును ఏర్పాటు చేశారన్నారు. ఈ కోర్టులో ఇద్దరూ, ఇద్దరూ చొప్పున సెటిల్ బ్యాట్మెంట్ గేమ్స్ ఆడ వచ్చని పేర్కొన్నారు. గంటకు రుసుము రూ.200 తీసుకుంటున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఒమ్మి సన్యాసిరావు, వైసీపీ నాయకులు బోని శ్రీనివాసరావు, స్థానిక నాయకులు మొల్లి జగ్గారావు, కిలాన రామారావు, మేళపు వరహాల



రెడ్డి, తంగేటి రాజు పాల్గొన్నారు.

## దువ్వాడ రైల్వేస్టేషన్ ఘటన.. విద్యార్థిని శశికళ మృతి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ దువ్వాడ స్టేషన్‌లో రైలు-ప్లాట్‌ఫాం మధ్య ఇరుక్కున్న శశికళ అనే విద్యార్థిని చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది. నిన్న (బుధవారం) విద్యార్థిని దువ్వాడ రైల్వేస్టేషన్‌లో ట్రైన్ దిగితూ జారిపడి రైలు-ప్లాట్‌ఫామ్‌కు మధ్య ఇరుక్కుపోయింది. బయటకు తీసిన రైల్వే సిబ్బంది ఆమెను చికిత్స నిమిత్తం షీలానగర్‌లోని ఓ ఆస్పత్రికి తరలించారు. అవయవాలు దెబ్బతినడంతో మృతిచెందినట్లు డాక్టర్లు ప్రకటించారు.

విద్యార్థిని శశికళ అన్నవరం నుంచి ప్రతిరోజు విశాఖ, దువ్వాడలో ఉన్న విజ్ఞాన కాలేజీకి వస్తుంది. బుధవారం కూడా గుంటూరు-రాయగఢ ఎక్స్‌ప్రెస్‌లో వచ్చిన ఆమె దువ్వాడ రైల్వే స్టేషన్‌లో రైలు దిగుతుండగా కాలుజారి రైలు-ప్లాట్‌ఫాం మధ్య ఇరుక్కుపోయింది. దీంతో రైల్వే సిబ్బంది, పోలీసులు, సహాయక బృందాలు రంగంలోకి దిగి గంటకుపైగా శ్రమించి ఆమెను బయటకు తీసి ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఈరోజు మృతి చెందింది.

## ముడసర్లోవ పార్క్‌లో వైభవంగా కంచర్ల వనజాతర



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 13 వ వార్డులో గల మూడసర్లోవ పార్కు నందు ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ , ఎస్. ఎస్. ఎల్ఎస్ క్రియేషన్స్ అధినేత కంచర్ల అచ్యుత రావు ఆధ్వర్యంలో కంచర్ల వన జాతర అంగరంగ వైభవంగా నిర్వహించారు. నగర సంస్కృతికి అలవాటు పడి గ్రామీణ మూలాలను మరిచిపోతున్నామని వాటిని తర్వాత తరాలకు అందించాల్సిన అవసరం అందరి మీద ఉందని దానిని తెలియజేసేందుకే ఈ జాతరను నిర్వహిస్తున్నామని అచ్యుత రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అచ్యుత రావు తనయుడు సినీ హీరో ఉపేంద్ర కుటుంబ సభ్యులు తో పాల్గొన్నారు.

పల్లెటూర్లను ప్రతిబింబించే విధంగా అనేక రకాలైన సాంస్కృతిక కార్యక్రమాలు పార్కులో పల్లెటూరు వాతావరణాన్ని సృష్టించాయి. ఈ ఆరిలోవ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇప్పటికే కంచర్ల ఉపేంద్ర బీఫార్మసీ చిత్రాలను చేస్తున్నట్లు మూడవ చిత్రం టైటిల్ ఐపిసి 369 సినీ హీరో ఉపేంద్ర అచ్యుత రావు ప్రకటించారు.

## మంటల్లో చిక్కుకొని యువతి మృతి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 14 వ వార్డు పరిధి బిలాల్ కాలనీ వద్ద యువతి ప్రమాదవశాత్తు మంటల్లో చిక్కుకొని మృతి చెందింది. ఘటనకు సంబంధించి ఫోర్త్ టౌన్ పోలీసులు స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.

బిలాల్ కాలనీ ప్రాంతానికి చెందిన సబ్బి వెంకట్రావు కుమార్తె రమా ( 19 ) వికలాంగురాలు ఇదిలా ఉండగా గురువారం కావడంతో యువతి తల్లిదండ్రులు ఇంట్లో పూజ మందిరం వద్ద దీపం పెట్టారు. అనంతరం పనుల నిమిత్తం ఇంటి నుండి బయటకు వెళ్లారు. ఈ క్రమంలో దీపాలు పూరింటికి తాకడంతో ఒక్కసారిగా పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ప్రమాదంలో మంటల్లో చిక్కుకొని యువతి రమా అక్కడికక్కడే సజీవ దహనం అయింది. ప్రమాదంలో మృతురాలి నానమ్మ చానమ్మ ( 75 ) కు , సోదరుడు శేఖర్ ( 14 ) కు స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. పోర్టల్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని కేజీహెచ్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పేదలకు దుప్పట్లు పంపిణీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని గంగపరదేశమ్మ గుడి వద్ద బుధవారం పేదలకు దుప్పట్లు పంపిణీ జరిగింది. ప్రముఖ వ్యాపారవేత్త ఆదినారాయణ మహిళా కళాశాల కరస్పాండెంట్ కొణతాల రఘునాథ్ జన్మదిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు .ముందుగా రఘునాథ్ అభిమానులు కేక్ కటింగ్ చేశారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా గంగ పరదేశమ్మ ఆలయ పునర్నిర్మానానికి ఐదు లక్షల రూపాయలు విరాళం అందజేశారు .ఈ కార్యక్రమంలో స్థానికులు పాలిమేర సత్యనారాయణ మనోహర్ గోపి చిన్న బుద్ధ సాయి తదితరులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా రఘునాథ్ కుమార్తె హాజరై పునర్నిర్మాణానికి శంకుస్థాపనతోపాటు పేదలకు దుప్పట్లు పండ్లు పంపిణీ చేశారు అలాగే ఆదినారాయణ మహిళా కళాశాలలో వైద్య శిబిరం నిర్వహించారు

## కడపలో ఉక్కు ఫ్యాక్టరీ వద్దా...

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కడప ఉక్కు ఫ్యాక్టరీ కోసం సిపిఐ పాదయాత్ర చేపడితే పాలకులలో గుబులెందుకు పుడుతుందో అర్థం కావడలేదని సిపిఐ విశాఖ జిల్లా సమితి తీవ్రంగా విమర్శించింది.

ఈ మేరకు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎం పైడిరాజు గురువారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.

విశాఖలోని ఉక్కు కర్మాగారాన్ని అమ్మేస్తున్న నిమ్మకు నీరెత్తినట్టు ఉన్న జగన్ ప్రభుత్వం కడప ఉక్కు పైనా అదే రీతిలో వ్యవహరిస్తోందని మండి పడ్డారు.

బాధ్యతాయుతంగా కడపలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు కోసం సీపీఐ తలపెట్టిన పాదయాత్ర కు పోలీసులు అనుమతి నిరాకరించడాన్ని తప్పు బట్టారు. కడప ఏమైనా నిషేధిత ప్రాంతమా అని ప్రశ్నించారు. అధికార పార్టీ సభలకు ఆగమేగాల మీద అనుమతులు, పెద్ద ఎత్తున పోలీసు పహారా, ట్రాఫిక్ మళ్లింపు చేస్తున్న ప్రభుత్వ యంత్రాంగం ప్రతిపక్షాలను ఎందుకు అడ్డుకుంటున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలాన్నారు.

పాదయాత్రకు అనుమతి లేదు అంటున్న పోలీసులు ప్రజా పక్షమా ? కేవలం అధికార పార్టీ పక్షమా అని ప్రశ్నించారు.

తక్షణమే కడపలో సిపిఐ పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## అత్యంత వైభవంగా కలశ జ్యోతి ప్రదర్శన



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక గవరపాలెం లో వెంచేసి ఉన్న శ్రీ కనక దుర్గ అమ్మవారి కి కలశ జ్యోతి ప్రదర్శన జరిగింది. అమ్మవారు సీతల దుర్గ గా భక్తులు కి కనులువిందుగా దర్శనం ఇచ్చారు.ఈ సందర్భంగా పురవీధుల్లో మహిళలు జ్యోతులను చేత పట్టుకుని ఊరేగింపుగా ఆలయానికి తరలివచ్చి అమ్మవారికి సమర్పించారు . ఆలయ వ్యవస్థాపకులు పి. వి రమణ, ఆలయ చైర్మన్ కర్రి సన్యాసినాయుడు, ఆలయ నిర్వాహకులు కాండ్రేగుల నాయుడు, ఆలయ ప్రధాన అర్చకులు బోగాపురపు వెంకట రమణ(బాబు) కొణతాల మురళి కృష్ణ, కొణతాల సంతోష్ అప్పారావు,సూరిశెట్టి నర్సింగరావు,పాలిమేర శ్రీను, కే ఎం నాయుడు, గండేపల్లి మురళి, లక్ష్మీనారాయణ, మళ్ళా రాజు, కొణతాల లోకేష్, సాయి, తేజ, రేవంత్, రాజేష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

# నండూరి ప్రసాదరావు భవనంలో కార్మిక సంఘం జనరల్ బాడీ సమావేశం



**పిఠాపురం, (విశాఖ సమాచారమ్):** రిక్షా కార్మిక సంఘం సిఐటియు అనుబంధం స్థానిక నండూరి ప్రసాదరావు భవనంలో వల్లూరి వెంకట్రావు అధ్యక్షతనపిఠాపురం పట్టణ రిక్షా కార్మిక సంఘం జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ జనరల్ బాడీ సమావేశాన్ని ఉద్దేశించి సీఐటీయూ పిఠాపురం అధ్యక్ష కార్యదర్శులు కరణం విశ్వనాథం కుంచే చిన్న మాట్లాడుతూ ఇటీవల ఆటోలు విపరీతంగా పెరగడం వల్ల రిక్షా కార్మికులకు పని లేకుండా కుటుంబం పోషన్లో చాలా ఇబ్బంది పడవలసిన పరిస్థితి ఉన్నందువల్ల రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేసి వీరి రిక్షాలకు మోటర్లు బిగించి కొత్త మోటారు రిక్షాలుప్రభుత్వం ఇవ్వాలని అలాగే ఆపేసిన సంక్షేమ పథకాలు వెంటనే విడుదల చేయాలని వీరు నివసించే ప్రాంతాల్లో డ్రైనేజీ రోడ్లు విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేయాలని అలాగే వీరి కుటుంబాలు నివాసం ఉంటున్న గృహాలకు శిధిలావస్థకు చాలా ఇల్లులు చేరాయని వాటికి మరమ్మత్తులు నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని వీరి కుటుంబాలకు రిజర్వేషన్లు కంపల్సరీ అమలు చేయాలని అలాగే రిక్షా కార్మికులకు ప్రత్యేకమైన వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి ఆ బోర్డు ద్వారా మెరుగైన సేవలు వీరికి అందించాలని ప్రభుత్వం డిమాండ్ చేయడం జరిగింది అనంతరం నూతన పిఠాపురం పట్టణ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందిఅధ్యక్ష కార్యదర్శులుగా పెదపాటి సత్యనారాయణ. ఏడిది నూకరాజు. వైస్ ప్రెసిడెంట్ శ్రీమంతుల సత్తిబాబు. జాయింట్ సెక్రెటరీ దూలపల్లి చిట్టిబాబు. క్యాషియర్ గా చాట్ల సోమరాజు. గౌరవ అధ్యక్షులుగా వి వెంకట్రావు. కమిటీ సభ్యులు మోర్త సూర్యారావు పల్లి సత్తిబాబు వేమగిరి ఆనందరావు కొల్లు రాజు బాబు కోళ్ల వెంకటరమణ దూలపల్లి ఏసు వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంఘ సభ్యులు ఏడిది సత్తిబాబు పెదపాటి రాజబాబు దేవరపు చంటి వేమగిరి అప్పారావు. గొడిచర్ల పేద బాలరాజు. కాకాడ. కొండయ్య. తదితరులు పాల్గొన్నారు.

# 9 నుంచి 14 వరకు శాఖాపరమైన పరీక్షలు



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** ఈ నెల 9 నుంచి 14వ తారీఖు వరకు శాఖాపరమైన పరీక్షలు జరగనున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి ఎం. గణపతిరావు పేర్కొన్నారు. జిల్లాలో మూడు కేంద్రాల్లో జరగనున్న పరీక్షల నిర్వహణ, ఏర్పాట్లపై గురువారం తన ఛాంబర్లో వివిధ శాఖల అధికారులు, పరీక్షా కేంద్రాల నిర్వాహకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అందరూ సమన్వయంతో వ్యవహరించి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని, తగిన చర్యలు తీసుకోవాలని డీఆర్వో ఆదేశించారు. సంబంధిత శాఖలు నిర్వర్తించాల్సిన బాధ్యతలను ఈ సందర్భంగా వివరించారు. గాజులరేగలోని సత్యా ఇనిస్టిట్యూట్ ఆఫ్ కళాశాలలో, ఐయాన్ డిజిటల్ లో, బొబ్బిలి స్వామి వివేకానంద కళాశాలలో 12 దశల్లో పరీక్షలు జరుగుతాయని, అందరూ అప్రమత్తంగా ఉండి పరీక్షలను సజావుగా జరిపించాలని సూచించారు.

ఈ సందర్భంగా పరీక్షల షెడ్యూల్‌ను వివరించారు. 9 నుంచి 14వ తేదీ వరకు ఆబ్జెక్టివ్ విధాన పరీక్షలు మూడు కేంద్రాల్లోనూ జరుగుతాయని, డిస్క్రిప్టివ్ పరీక్షలు బొబ్బిలి స్వామి వివేకానంద కళాశాలలో మాత్రమే జరుగుతాయని అభ్యర్థులు గమనించాలని సూచించారు. పరీక్షలు ఉదయం 9.00 నుంచి 12.00 గంటల వరకు, మధ్యాహ్నం 2.00 నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. ప్రత్యేక కేటగిరీ కిందకు వచ్చే అభ్యర్థులకు అదనంగా మరో గంట సమయం కేటాయిస్తామని ఆయన స్పష్టం చేశారు. అభ్యర్థులు మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడినా, నిబంధనలు అతిక్రమించినా, ఇతరులకు ఇబ్బంది కలిగించేలా ప్రవర్తించినా.. చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. లైజన్ అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని పరీక్షల నిర్వహణను పర్యవేక్షించాలని సూచించారు.

సమావేశంలో పరీక్షల విభాగం సూపరింటెండెంట్ మహేశ్, ఏపీపీఎస్సీ ప్రతినిధులు, వివిధ విభాగాల అధికారులు, పరీక్షా కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫెన్సింగ్ క్రీడాకారులను అభినందించిన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల



**విజయనగరం:** రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులను, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అభినందించారు. ఇప్పటికే ఖోఖో, కబడ్డీ క్రీడల్లో జిల్లాకు ఎంతో ఖ్యాతి ఉందని, ఫెన్సింగ్‌లో కూడా క్రీడాకారులు రాణించడం అభినందనీయమని అన్నారు. జాతీయ స్థాయి పోటీల్లో కూడా విజేతలుగా నిలిచి, జిల్లాకు మంచి పేరు తేవాలని కోలగట్ల కోరారు.

కాకినాడలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్-14 ఫెన్సింగ్ పోటీల్లో జిల్లాకు చెందిన ఎ.రుత్విక్, సిహెచ్ ఛరిష్మా విజేతలుగా నిలిచారు. వీరిరువురు కేరళ లో జరిగే జాతీయ పోటీల్లో పాల్గొననున్నారు. అండర్ విభాగంలో విజేతలుగా నిలిచిన కె.పవన్‌కుమార్, కె.లక్ష్మీనారాయణ, మహారాష్ట్రలోని నాసిక్‌లో జరిగే జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీల్లో పాల్గొననున్నారు.

# పనిప్రదేశాలలో మహిళలపై వేధింపులకు పాల్పడితే కఠినచర్యలు




**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పని ప్రదేశాలలో మహిళలపై జరిగే వేధింపులను నిరోదించాలని జిల్లా మహిళా శిశుసంక్షేమ అధికారి జి. వరహాలు పిలుపునిచ్చారు. బందలుప్పి, డి.కె.పట్నం గ్రామాలలో పనిప్రదేశాలలో మహిళలపై లైంగిక వేదింపులు, నివారణ, నిషేదం, సంస్కరణలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశుసంక్షేమ అధికారి జి. వరహాలు మాట్లాడుతూ భారత రాజ్యాంగం లింగభేదం లేకుండా అందరికీ సమాన హక్కులు కల్పించిదని, పని ప్రదేశాలలో మహిళలను వేధించకూడదని, వారిపై వేధింపులకు పాల్పడితే చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. పని ప్రదేశాలలో మహిళలకు మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు. పురుషులతో పాటుగా స్త్రీలకు సమానవేతనం యివ్వాలని తెలిపారు. పనిప్రదేశాలలో మహిళలకు లైంగిక వేదింపులనుండి రక్షణ పొందేందుకు ప్రభుత్వం పనిప్రదేశాలలో వేదింపుల నిరోధక చట్టం తీసుకువచ్చిందని, ఎవరైనా మహిళలపై లైంగిక వేదింపులకు పాల్పడితే వెంటనే మహిళా శిశు సంక్షేమ అధికారులకు పిర్యాదు చేయాలన్నారు. వేదింపుల జరుగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమశాఖ ప్రాజెక్టు డైరెక్టర్లు, సూపర్వైజర్లు, అంగన్వాడి వర్కర్లు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రత్యేక హెూదాకు నో ఛాన్స్

ఏపీకి ప్రత్యేక హెూదా విషయంలో కేంద్రం గతంలో ఇచ్చిన హామీ ఇప్పటికీ అమలుకాలేదు. దీనిపై ఎనిమిదేళ్లుగా సీఎంలు చంద్రబాబు, వైఎస్ జగన్ కేంద్రం వద్ద పలుమార్లు లాబీయింగ్ చేస్తూనే ఉన్నారు. మధ్యలో ప్రత్యేక హెూదాకు బదులు ప్యాకేజీ ఇస్తామంటూ ప్రతిపాదించిన కేంద్రం.. దానికి చట్టబద్ధత ఇచ్చేందుకు అంగీకరించలేదు. ఈ నేపథ్యంలో ప్రత్యేక హెూదా కోసం ఓవైపు ఏపీ ప్రభుత్వం ఇంకా ప్రయత్నాలు చేస్తుండగానే బీజేపీ జాతీయ నేతగా ఉన్న పురందేశ్వరి ఆ ఛాన్స్ లేదని కుండబద్దలు కొట్టేశారు.

ప్రకాశం జిల్లాకు వచ్చిన పురందేశ్వరి.. ఏపీకి ప్రత్యేక హెూదాపై మీడియా అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఏపీ సహా ఏ రాష్ట్రానికీ ఇప్పుడు కేంద్రం ప్రత్యేక హెూదా ఇచ్చే అవకాశం లేదని స్పష్టం చేశారు. అలాగే రాష్ట్రాలకు కేంద్రం ఇచ్చే పన్నుల వాటాను 32 శాతం నుంచి 42 శాతానికి పెంచిన విషయాన్ని అమె గుర్తుచేశారు. మరోవైపు ఏపీకి ప్రత్యేక హెూదాకు బదులుగా కేంద్రం గతంలో ప్రకటించిన ప్యాకేజీని గత సీఎం చంద్రబాబు అంగీకరించిన విషయాన్ని కూడా పురందేశ్వరి గుర్తుచేశారు.

మరోవైపు ఏపీకి కేంద్రం ఇస్తున్న నిధులు పక్కదోవ పడుతున్నాయని బీజేపీ నేత పురందేశ్వరి ఆరోపించారు. కేంద్రం ఇచ్చిన నిధులతో జేబులు నింపుకోకుండా ప్రజల కోసం ఉపయోగించాలంటూ వైసీపీ ప్రభుత్వానికి సూచించారు. ఇప్పటికే బీజేపీ నేతలు కేంద్ర నిధుల వినియోగం విషయంలో వైసీపీ ప్రభుత్వంపై నిత్యం విమర్శలు చేస్తూనే ఉన్నారు. ఇదే కోవలో పురందేశ్వరి మరోసారి ఇదే అంశాన్ని ప్రస్తావించారు. ముఖ్యంగా ఎన్నికలు దగ్గరపడుతున్న నేపథ్యంలో ఈ విషయాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీజేపీ నేతలు ప్రయత్నిస్తున్నారు.

# మద్దతు ధరకు ధాన్యం విక్రయించాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** మద్దతు ధరకు ధాన్యం విక్రయించాలని జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్ రైతులను కోరారు. గరుగుబిల్లి మండలం చినగొడ బలో జాయింట్ కలెక్టర్ పర్యటించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. తేమ, నాణ్యత కొలిచే యంత్రాల పనితీరును పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం సిబ్బందికి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లా డుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు సాఫీగా జరుగుటకు అన్ని చర్యలు తీసు కున్నామన్నారు. ధాన్యం కొనుగోలుపై రైతులు పూర్తి అవగాహన పొందాలని కోరారు. మద్దతు ధర కంటే తక్కువ ధర కు విక్రయించ వద్దని పిలుపునిచ్చారు. ప్రభుత్వము ద్వారా కొనుగోలు చేసిన ధాన్యము నింపడానికి రైతులే గోనె సంచులను ఏర్పాటు చేసుకుంటే, ప్రతి 40 కిలోల సామర్థ్యం గల గోనె సంచికి రూ.3.39 లు చెల్లించడం జరుగు తుందని జాయింట్ కలెక్టర్ అన్నారు.

**రైతులకు ధాన్యం రవాణా ఖర్చులు**

రైతులకు ధాన్యం రవాణా ఖర్చులు చెల్లించుటకు నిర్ణయించినట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. ధాన్యం రవాణా అంశాన్ని కాంట్రాక్టర్లకు అప్పగించడం జరిగిందని, అయితే రైతుల ధాన్యం కొనుగోలు నిబంధనలకు అనుగుణముగా కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన తరువాత రైస్ మిల్లులకు తరలించడానికి అయ్యే రవాణా చార్జీలు రైతులు భరిస్తే దానిని చెల్లిస్తామని ఆయన వివరించారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరలను రైతులకు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. పార్వతీపురం డివిజన్ లో 8 కిలో మీటర్ల వరకు ఒక మెట్రిక్ టన్నుకు రూ. 295 లు, పాలకొండ డివిజన్ లో మూడు వందల రూపాయలు స్లాబ్ ధర చెల్లించడం జరుగుతుందని ఆయన అన్నారు. 8 నుండి 20 కిలో మీటర్లు వరకు ప్రతి అదనపు కిలోమీటరుకు ఒక మెట్రిక్ టన్నుకు 7 రూపాయలు, 20 నుండి 40 కిలో మీటర్ల వరకు ప్రతి అదనపు కిలోమీటరుకు మెట్రిక్ టన్నుకు 6.50 రూపాయలు, 40 నుండి 80 కిలో మీటర్లు వరకు ప్రతి అదనపు కిలోమీటరుకు మెట్రిక్ టన్నుకు 6 రూపాయలు, 80 కిలో మీటర్లు పైబడి ప్రతి అదనపు కిలోమీటరుకు మెట్రిక్ టన్నుకు 5.50 రూపాయలు చెల్లించడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రముఖ సంస్కృతాంధ్ర పండితులు రాంభొట్ల లక్ష్మీనారాయణ శాస్త్రి జయంతి. (డిసెంబర్ 9)



రాంభొట్ల లక్ష్మీనారాయణ శాస్త్రి ప్రసిద్ధిచెందిన పురాణ ప్రవచకుడు, సంస్కృతాంధ్ర పండితుడు.

ఈయన పాలకొండ మండలంలోని గుడివాడ అగ్రహారంలో ముఖలింగేశ్వరుడు, సోదెమ్మ దంపతులకు డిసెంబరు 9, 1908-జన్మించారు. చిన్నతనంలోనే తండ్రి వద్ద రామాయణ, భారత, భాగవతాలను విని తెలుసుకున్నారు. 13వ ఏట తండ్రి మరణించగా శ్రీహరిపురం లో కొంతకాలం అధ్యాపకునిగా పనిచేశారు.

గొల్లాది లో గన్నవరపు అబ్బన్నశాస్త్రి వద్ద చేరి కాళిదాస త్రయాన్ని, కావ్య నాటకాలను 18 నెలలలో పూర్తిచేశారు . తర్వాత విజయనగరం లోని సంస్కృత కళాశాలలో విద్యార్థిగా చేరారు . తాతా సుబ్బరాయశాస్త్రి, నౌడూరు వేంకటశాస్త్రి, పేరి వేంకటేశ్వరశాస్త్రి, అప్పల్ల జోగన్నశాస్త్రి, కొంపెల్ల విశ్వనాథశాస్త్రి తదితరుల వద్ద వ్యాకరణం నేర్చుకున్నారు . గంటి సూర్యనారాయణ దగ్గర మీమాంసాదులను, పరవస్తు రామానుజాచార్యులు వద్ద ఋగ్వేదం, భాషాశాస్త్రం, ఉపనిషత్తులను నేర్చుకున్నారు .

1929 లో పార్వతీపురం పాఠశాలలో సంస్కృత పండిత పదవిని చేపట్టారు . 1940 లో టెక్కలి పాఠశాలలో తెలుగు పండితునిగా చేరారు . 1951 లో విశాఖపట్నం లోని ఎ.వి.ఎన్. కళాశాలలో పండిత పదవికి ఎంపికయ్యారు . ఆంధ్ర విశ్వకళా పరిషత్ లో ఆంధ్ర పండిత పదోన్నతిని పొంది మూడు సంవత్సరాలు సేవలందించారు .

పదవీ విరమణ చేసిన తర్వాత విశాఖపట్నంలో స్థిరపడ్డారు. 1950 లో దివ్యజ్ఞాన సమాజం లో భగవద్గీత ప్రవచనం ప్రారంభించారు .1969 నుండి 1975 వరకు ద్వారకానగర్ లోని శంకరమఠంలో రామాయణ, భారత, భాగవతాలను నిరాఘాటంగా ప్రవచించారు . తర్వాత 1975 నుండి రెండు దశాబ్దాలు మధురానగర్ లో రామాయణాది పురాణాలే కాకుండా శ్రీ సీతారామాంజనేయ సంవాదం, ఉత్తర రామ చరిత్ర, భాస్కర రామాయణం, వివేక చూడామణి మొదలైన గ్రంథాల సారాన్ని కూడా అందరికి ప్రవచనాల రూపంగా అందించారు. ఈయన అనర్ఘ రాఘవం, అభిజ్ఞాన శాకుంతలం, మేఘ సందేశం, విక్రమోర్వశీయం, మాళవికాగ్ని మిత్రం, రఘువంశ రత్నాలు, కాశీ శతకం, రామచంద్ర శతకం మొదలైన సంస్కృత కావ్యాలను ఆంధ్రీకరించారు . ప్రతీకారం పేరుతో సంస్కృత నాటకం రచించారు.

విశాఖపట్నంలో వీరికి 1968లో షష్టిపూర్తి ఉత్సవం వైభవంగా జరిగినది. ఈయన 1995 నవంబరు 19 తేదీన పరమపదించారు.

డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్
9490833108.

# అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం 9 డిసెంబరు

**అవినీతి ప్రభావం:**

అవినీతి కారణంగా పేద ప్రజల జీవన ప్రమాణాలు మరింతగా దిగజారుతాయి. దారిద్ర్యం, వివిధ రంగాల్లో అస్థిరత పెరిగిపోతాయి. అంతిమంగా అది మౌలిక వసతుల వైఫల్యానికి, రాజ్య వైఫల్యానికి దారి తీస్తుంది. ప్రభుత్వాలు, ప్రయివేటు సంస్థలు, ఎన్జీవోలు, మీడియా, వ్యక్తులు కలసికట్టుగా అవినీతి వ్యతిరేక ఉద్యమంలో పాలుపంచుకోవాల్సి ఉంది. అవినీతి వల్ల మానవ హక్కుల ఉల్లంఘనలు, మార్కెట్ అనిశ్చితి, జీవన ప్రమాణాల నాణ్యంలో క్షీణత లాంటివి చోటు చేసుకుంటాయి. వ్యవస్థీకృత నేరాలు పెరిగిపోతాయి.

**అవినీతిని అరికట్టగలిగే మార్గాలు**

కోర్టుల్లో ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేయడం, హక్కుల కమిషన్లను ఆశ్రయించడం, ఇంటర్నెట్, టీవీ, ప్రింట్ మీడియాను ఆశ్రయించడం, సమాచార హక్కు చట్టం కింద సమాచారం కోరడం వంటి వాటి ద్వారా అవినీతిని కొంతమేరకైనా తగ్గించవచ్చు. యాంటీ కరెప్షన్ సంస్థలు ఏర్పాటు చేయడం, రాజకీయ పక్షాలకు నిధులు అందించడం లో, పాలనావ్యవహారాల్లో పారదర్శకత పెంచడం, ప్రతిభ, సామర్థ్యం లాంటి అంశాల కారణంగా నియామకాలు, ప్రమోషన్లు చేపట్టడం లాంటి చర్యలు తీసుకోవాలని ఈ రంగంలో నిపుణులు సూచిస్తున్నారు. అనుమానాస్పద లావా దేవీలను గుర్తించడం, వివిధ దేశాలు పరస్పరం సహకరించు కోవడం, అన్ని రంగాల్లో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం లాంటి వాటి ద్వారా అవినీతిని కొంతమేరకు తగ్గించవచ్చు.

ఎన్నికల రాజకీయ వ్యవస్థలో అవినీతి తొలగించేందుకు సంస్కరణలు చేపట్టాలి. ప్రతీ కార్యాలయంలో సేవల వివరాలు అవి పొందే విధి విధానాలు ఏ పని ఎన్నిరోజుల్లో చేస్తారో వివరించే ఫిజికల్ చార్టర్‌లు చాలా శాఖల్లో ప్రకటించారు. వీటిని సక్రమంగా అమలుజరిగేలా కార్యాచరణ ఉండాలి. పారదర్శకతకోసం సమాచార హక్కు చట్టం ద్వారా పూర్తి సమాచారం ప్రజలకు తెలుసుకునే వీలు కలిగింది. దీన్ని సక్రమంగా వినియోగించుకుంటే అవినీతి దూరమవుతుంది. కేంద్రీకృత పాలన అవినీతికి మూలమైంది. దీనికి విరుగుడుగా అధికార వికేంద్రీకరణ జరగాల్సి ఉంది. జవాబుదారీతనంతో స్థానిక ప్రభుత్వాలు సాధించాలి. మన దేశాన్ని మనమే రక్షించుకునే దిశగా ప్రతీ ఒక్కరూ అవినీతికి వ్యతిరేకంగా ప్రతిన బూనాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# జంజావతి ప్రాజెక్ట్ పనుల పునః ప్రారంభం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జంజావతి ప్రాజెక్ట్ ను పునః ప్రారంభించాలని నీటి పారుదల శాఖ అధికారి అంబటి రాంబాబు ను కలిసి వినతిపత్రం అందజేసినట్లు ఏ.పి. టిడ్కో ఛైర్మెన్ జమ్మాన ప్రసన్న కుమార్ అన్నారు. అధికారిక పర్యటనలో భాగముగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటి పారుదల శాఖా మాత్యులను వారి యొక్క క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకముగా కలిసి వారిని పుష్ప గుచ్చము, దుశ్శాలువాతో ఘనముగా సత్కరించడం జరిగింది.ఛైర్మన్ ణీ మంత్రి వర్యులు ఆత్మీయంగా పలకరిస్తూ అభినందించడం జరిగింది. పార్వతీపురం మన్యం జిల్లా, రాజ్యలక్ష్మి పురం గ్రామములో స్వర్గీయ వై.ఎస్. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్న హయాములో జలయజ్ఞం లో జంజావతి ప్రాజెక్ట్ మీద రబ్బర్ డాం నిరాణాన్ని వివరిస్తూ కాలువ పనుల ప్రారంభము లో జరుగుతున్న జాప్యం కోసం వివరించడం జరిగింది నేడు ప్రస్తుతం జంజావతి ప్రాజెక్ట్ పనులను దంగభద్ర గ్రామం వద్ద మన ప్రభుత్వం చొరవతో 5 కోట్ల రూపాయలు శాంక్షన్ లభించి పనులు జరుగుతున్న యని వివరిస్తూ మిగిలిన పనులు ఆర్ కె ఎన్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు ఇంకనూ చేయవలసిన ఉన్నటువంటి వాటర్ డిస్ట్రిబ్యూషన్ కొరకు చేపట్టినటువంటి 14.94 కిలోమీటర్లు మరియు 26.925 కిలోమీటర్లు క్రింది స్థాయి లింక్ కాలువ నిర్మాణ పనులను తిరిగి ప్రారంభించమని, ఈ పనుల పూర్తి జరిగితే కొన్ని వందల మంది రైతులకు మరియు కొన్ని వేల ఏకరాల భూమి సాగు లోకి వచ్చి ఈ ప్రాంత రైతుల జీవనాధారమైన వ్యవసాయం చేసుకొని వారు సంతోషముగా జీవించడానికి అవకాశం ఉంటుంది అని ఈ విషయమై సంభందిత ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఉన్నత స్థాయి అధికారుల ఇచ్చినటువంటి ప్రాదేశిక రిపోర్టును కూడా జత పరుస్తూ మంత్రి వర్యులు అంబటి రాంబాబుకి రైతుల పక్షాన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మంత్రి వర్యులు టిడ్కో ఛైర్మన్ ఇచ్చినటువంటి వినతి పై సత్వరమే స్పందిస్తూ రాష్ట్ర కార్యాలయపు ఉన్నత స్థాయి సిబ్బందితో మాట్లాడి వారికి ప్రస్తుత ప్రాధాన్యతను తెలియ పరుస్తూ, ఇంకనూ చేయవలసి ఉన్నటువంటి నిర్మాణ పనులను వెనువెంటనే మొదలు అయ్యే విధముగా సదరు కాంట్రాక్టర్ వారికి ఆదేశాలు ఇవ్వాలని ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమం లో పలువురు ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్స్, నియోజక వర్గ ప్రజా ప్రతినిధులు మరియు రైతు నాయకులు పాల్గొన్నారు.

# భూహక్కు పత్రాలలో తప్పులుంటే మార్పులు చేసుకోవచ్చు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** భూహక్కు పత్రాలలో తప్పులుంటే మార్పులు చేసుకోవచ్చునని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ తెలిపారు. బుధవారం తహశీల్దార్ల, రెవన్యూ సిబ్బందితో భూ సర్వేపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

ఈ సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ సూచనలిస్తూ భూహక్కు పత్రాలలో ఫోటో మిస్సింగు, వివరాలు నమోదులో తప్పులుంటే మార్పులు చేయాలని అధికారులను ఆదేశించారు. భూ హక్కు పత్రాలలో తప్పులున్నా, భూమి వివరాలు నమోదు కాకున్నా రైతులు ఆందోళన చెందనవసరం లేదని, మ్యుటేషను ధరఖాస్తు ద్వారా మార్పులు చేసుకోవచ్చునని తెలిపారు. ఈ విషయాన్ని రైతులందరికీ విలేజ్ రెవిన్యూ అధికారులు తెలియజేయాలన్నారు. నోటీసులు రైతులందరికీ వ్యక్తిగతంగా అందజేసి, రశీదులు తీసుకొని రికార్డు చేయాలన్నారు.. భూ సర్వేకు సంబంధించిన మొత్తం రికార్డు భద్రపరచాలన్నారు. రైతుల వివాదాలకు సంబంధించిన వారి వాదనలను, రికార్డులను, మొబైల్ కోర్టు ఆర్డర్లను భద్రపరచాలని తెలిపారు. రీ సర్వే ప్రక్రియ పక్కాగా అమలుచేయాలని అదికారులను జిల్లా కలెక్టరు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టు ఒ. ఆనంద్, సబ్ కలెక్టరు నూరుల్ కమర్, జిల్లా రెవిన్యూ అదికారి జె. వెంకటరావు, జిల్లా సర్వే సెటిల్మెంటు అధికారి కె. రాజకుమార్, తహశీల్దార్లు, మండల సర్వేయర్లు, వి.ఆర్.ఒ.లు పాల్గొన్నారు.

# నగరంలో నయా మోసం

ఇల్లు అద్దెకు ఇస్తామని ఓఎల్ఎక్స్ వంటి యాప్‌లు, వెబ్‌సైట్‌లలో పెట్టి మోసపోయామంటూ స్టేషన్‌కు వచ్చేవారి సంఖ్య ఇటీవల కాలంలో పెరుగుతోంది.

అద్దెకు ఇల్లు కావాలంటూ...టోకరా,డిఫెన్స్‌లో ఉద్యోగం చేస్తున్నామంటూ కబురు,ఇల్లు అద్దెకు ఇస్తామని యాప్స్‌లో పెట్టినవారే లక్ష్యం

నగరంలో కొద్దిరోజులుగా పెరుగుతున్న ఈ తరహా మోసాలు,రెండు నెలల్లో దాదాపు 45 కేసులు నమోదు

(విశాఖపట్నం):విశాలాక్షి నగర్‌లో విశ్రాంత ఉద్యోగి ఒకరు తన ఇంటి పై పోర్షన్‌ను అద్దెకు ఇవ్వాలనుకుని ఓఎల్ఎక్స్‌లో పెట్టారు. ఒక వ్యక్తి తాను ఆర్మీలో పనిచేస్తున్నానంటూ ఫోన్ చేశాడు. తమ శాఖ నిబంధనల ప్రకారం అద్దెను అడ్వాన్స్‌గా ముందుగానే ఇచ్చేస్తామన్నాడు. లావాదేవీల కోసమంటూ ముందుగా ఒక రూపాయి తన గూగుల్‌పేకు పంపించాలని కోరాడు. రూపాయి పంపగానే వెంటనే రెండు రూపాయలు వెనక్కి పంపించాడు. తిరిగి రూ.వంద పంపించమనడంతో అలాగే పంపగా వెంటనే రూ.200 వెనక్కి పంపించాడు. అలా ఒకేసారి రూ.20 వేలు గూగుల్ పే చేయించుకున్నాడు. ఆ తరువాత ఫోన్ స్విచ్ ఆఫ్ చేసేశాడు.

సీతమ్మధార ఎంఎంటీఎస్ కాలనీకి చెందిన ప్రసాద్ కూడా తన ఇంటిని అద్దెకు ఇచ్చేందుకు ఓఎల్ఎక్స్‌లో పెట్టగా నేవీ ఉద్యోగినంటూ ఎవరో ఫోన్ చేసి ఇదే మాదిరిగా రూ.50 వేలు గుంజేశాడు.

నగరంలో అద్దె ఇళ్ల పేరిట మోసాలు పెరుగుతున్నాయి. సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడంతో ప్రస్తుతం అందరూ ఆన్‌లైన్‌లోనే తమ లావాదేవీలను పూర్తిచేసుకుంటున్నారు. ఇలాంటివాటి కోసం రూపొందించిన ఓఎల్ఎక్స్ యాప్‌కు ప్రజల్లో ఆదరణ బాగానే ఉంది. ఎవరైనా ఇల్లు అద్దెకు ఇవ్వాలన్నా, కావాలనుకున్నా సరే ఓఎల్ఎక్స్ యాప్‌లో శోధిస్తున్నారు. అద్దెకు ఇవ్వాలనుకుంటున్న ఇంటి ఫొటోలు, ప్రాంతం, నెలవారీ అద్దె, అడ్వాన్స్ వంటి వివరాలతోపాటు ఆసక్తి ఉన్నవారు సంప్రతించేందుకు వీలుగా యజమానులు తమ ఫోన్ నంబర్‌ను పొందుపరుస్తున్నారు. కొంతమంది సైబర్ నేరగాళ్లు ఆ వివరాలను తీసుకుని మోసాలకు పాల్పడుతున్నారు. అద్దెకు ఇల్లు ఇస్తామని ఓఎల్ఎక్స్‌లో పెట్టినవారి ఫోన్ నంబర్‌కు కాల్ చేస్తున్నారు. తాము ఆర్మీ లేదా నేవీలో పనిచేస్తున్నామని, ఇటీవలే విశాఖకు బదిలీపై వచ్చామని...ఇంటి కోసం వెతుకుతున్నామని చెబుతున్నారు. ఓఎల్ఎక్స్‌లో పెట్టిన ఇల్లు తమకు బాగా నచ్చిందని, అద్దె కూడా సమ్మతమేనని చెప్పి, తమకు శాఖాపరంగా కొన్ని నిబంధనలు వుంటాయంటూ ముగ్గులోకి దింపుతున్నారు. తమ శాఖ నిబంధనల ప్రకారం అద్దె అడ్వాన్స్‌గానే ఇచ్చేస్తారని నమ్మబలుకుతున్నారు. 'అద్దె ఇంటి యజమాని ఖాతా నుంచి ఎంత పంపిస్తే అంతకు రెండింతలు పంపిస్తామంటూ...' ముందుగా ఒక్క రూపాయి పంపాల్సిందిగా కోరుతున్నారు. ఇంటి యజమాని గూగుల్‌పేలో ఒక రూపాయి పంపగానే వెంటనే వారికి తిరిగి రెండు రూపాయలు పంపిస్తున్నారు. ఇలా రెండు, మూడుసార్లు కొద్ది కొద్ది మొత్తాలను పంపాలని కోరుతూ, వారికి తిరిగి రెండింతలు పంపించేస్తున్నారు. ఇంటి యజమానులకు వారిపై నమ్మకం కుదిరిన తర్వాత కాస్త పెద్దమొత్తం పంపించగానే అవతలి వ్యక్తి తన ఫోన్‌ను స్విచ్ ఆఫ్ చేసేస్తున్నారు. ఇటీవల కాలంలో నగరంలో ఈ తరహా మోసాలు పెరగడంతో బాధితులు సైబర్‌క్రైమ్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదులు అందజేస్తున్నారు. ఇటువంటివి గత రెండు నెలల్లో దాదాపు 45 కేసులు నమోదైనట్టు సైబర్‌క్రైమ్ పోలీసులు పేర్కొంటున్నారు.

అత్యాశకు పోవడం వల్లే మోసాలు,కె.భవానీప్రసాద్, సైబర్‌క్రైమ్ సీఐ

ఇల్లు అద్దెకు ఇస్తామని ఓఎల్ఎక్స్ వంటి యాప్‌లు, వెబ్‌సైట్‌లలో పెట్టి మోసపోయామంటూ స్టేషన్‌కు వచ్చేవారి సంఖ్య ఇటీవల కాలంలో పెరుగుతోంది. అపరిచితులంతా ఆర్మీ, నేవీ వంటి రంగాల్లో పనిచేస్తున్నామని చెప్పి నమ్మించి మోసాలకు పాల్పడుతున్నారు. ఒక్క రూపాయి వేస్తే తిరిగి రెండు రూపాయలు పంపించాడు కాబట్టి, రూ.పది వేలు ఇస్తే ఒకేసారి రూ.20 వేలు ఇస్తాడనే ఉద్దేశంతో కొంతమంది డబ్బులు పంపించేస్తున్నారు. ఊరకనే డబ్బులు ఇస్తామని ఎవరైనా చెబితే వాళ్లు కచ్చితంగా మోసగాళ్లు అని గుర్తించి దూరంగా పెట్టాలి. ఈ తరహా మోసాలు పెరుగుతుండడంతో ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.

# 13 వ వార్డు లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామక్రిష్ణ బాబు ఆదేశాలు మేరకు 13వార్డు అధ్యక్షులు పాత్రకొండ ధర్మారావు అధ్యర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రనికి అన్నే నినాదం తో ప్రజలు సమస్య లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో వార్డు తెలుగుయువత అధ్యక్షులు తురకపూడి బాలస్వామి, ఈస్ట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు పట్టానూకరాజు , క్లస్టర్ ఇంచార్జ్ సోనాపురం సుధాకర్, టీడీపీ నాయకులు భేరవుడు, గుజ్జా శ్రీనివాసరావు, ఓశెట్టి గురుమూర్తి, ఓశెట్టి పైడిరాజు గారు. నెల్లి అప్పారావు, సురేంద్ర, కృష్ణ, సిరిపురపు జోగారావు, బి.శివశంకర్, ఏ. శివ, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# విపత్తుల నివారణకు తక్షణ స్పందన అవసరం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** విపత్తుల నివారణకు తక్షణ స్పందన అవసరమని జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావు అన్నారు. విపత్తుల నిర్వహణ, నివారణపై జాతీయ విపత్తుల యాజమాన్య సంస్థ సౌజన్యంతో రాష్ట్ర విపత్తుల యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో ఆపద మిత్రలకు 12 రోజుల శిక్షణా కార్యక్రమం గురువారం సెయింట్ పాల్ లూథరన్ చర్చి వద్ద ప్రారంభం అయింది. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డి.ఆర్.ఓ మాట్లాడుతూ విపత్తుల నిర్వహణ, నివారణపై ఆపద మిత్ర శిక్షణ పొందడం శుభ సూచకం అన్నారు. శిక్షణా కార్యక్రమాన్ని ఆసక్తితో స్వీకరించాలని తద్వారా సమాజానికే కాకుండా సొంతానికి కూడా ఉపయోగపడుతుందని ఆయన వివరించారు. తుఫానులు, వరదలు, భూకంపాలు, వడ దెబ్బ తదితర అంశాలు విపత్తుల క్రింద వస్తాయని ఆయా సమయాల్లో ఏవిధంగా స్పందించాలనే అంశంపై శిక్షణా కార్యక్రమం ఉపయోగ పడుతుందని ఆయన చెప్పారు. విపత్తుల నిర్వహణ, నివారణలో పాల్గొనడం గొప్ప అదృష్టం అని ఆయన పేర్కొన్నారు. ఆపద మిత్రలు తమ ప్రాంతంలో విపత్తుల సమయంలో చురుకుగా వ్యవహరించి ఆస్తి, ప్రాణ నష్టాల నివారణలో అంకిత భావంతో పనిచేయాలని ఆయన కోరారు. పార్వతీపురం మన్యం జిల్లా విపత్తుల నిర్వహణలో ఆదర్శంగా నిలవడానికి ఆపద మిత్రలు ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి డా.ఎం. అశోక్ కుమార్ మాట్లాడుతూ విపత్తులు సంభవించినపుడు ప్రాణ, ఆస్తి నష్టాలను, ఆరోగ్య సమస్యలు, ఉపాధి కోల్పోవడం వంటి సమస్యలను సమాజం ఎదుర్కుంటుందని అన్నారు. విపత్తులలో కలిగే నష్టాలు, బాధల నుండి నివారణకు, అండగా ఉండుటకు ఆపద మిత్రలను ఎంపిక చేసి శిక్షణ కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. గ్రామ వాలంటీర్లు, ఆశాలు, హెూం గార్డులు, నెహ్రూ యువ కేంద్రం వాలంటీర్లు తదితర వర్గాల నుంచి ఆపద మిత్రలను ఎంపిక చేయడం జరిగిందని ఆయన చెప్పారు. శిక్షణా కార్యక్రమం 12 రోజుల పాటు సాగుతుందని ఆయన అన్నారు. వివిధ అంశాలపై నిపుణులైన వారితో శిక్షణ ఉంటుందని ఆయన తెలిపారు.జిల్లా గ్రామ పంచాయితీ అధికారి బలివాడ సత్యనారాయణ మాట్లాడుతూ విపత్తులకు ముందు, విపత్తుల సమయంలో, విపత్తుల అనంతరం తీసుకోవలసిన చర్యలపై చక్కని అవగాహన, ప్రణాళిక ఉండాలని అన్నారు.జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. టి. జగన్మోహన రావు మాట్లాడుతూ తక్కువ సమయంలో స్పందించడం వలన ప్రాణాలు కాపాడగలమన్నారు. జిల్లా మత్స్య శాఖ అధికారి వేముల తిరుపతయ్య మాట్లాడుతూ ఆపద మిత్ర సామాజిక బాధ్యత కలిగిన అంశం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి లోచర్ల రమేష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జావేద్, జిల్లా శిక్షణా మేనేజర్ ఏ.దేముడు, తదితరులు పాల్గొన్నారు.

# పరవాడ గ్రామంలో టిడిపి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి



పరవాడ ,(విశాఖ సమాచారమ్)బీ మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి ఆదేశాల మేరకు మండల తెలుగు యువత అధ్యక్షులు పైల చిన అక్కు నాయుడు మరియు పరవాడ గ్రామ కమిటీ అధ్యక్షుడు పైల సన్యాసినాయుడు ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని ప్రారంభించి గ్రామంలో ఇంటింటికి వెళ్లి వారి ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం పాలన వలన ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని, వారి వద్ద నుండి పలు సమస్యలను నమోదు చేసుకున్నారు.. ఈ కార్యక్రమంలో సుజాత, పోతల మాధవరావు, బంగారం గణేష్, పైల నర్సింగ్ టిడిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# జిపిడిపి శిక్షణా కార్యక్రమం ముగింపు




**బిక్కవోలు, (విశాఖ సమాచారమ్):** బిక్కవోలు మండల పరిషత్ కార్యాలయం నందు మంగళవారం మొదలైన గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక - 2023-24 పై ఒకరోజు శిక్షణా కార్యక్రమం గురువారం తో ముగిసినట్లు బిక్కవోలు ఎంపీడీవో తెలియజేశారు.సోమవారం అన్ని గ్రామాల సర్పంచులకు, ఎంపిటిసిలకు, కార్యదర్శులకు, మండల అధికారులకు శిక్షణ జరుగగా, మంగళవారం తొస్సిపూడి, బలభద్రపురం, ఇళ్ళపల్లి, రంగాపురం, కాపవరం,కొమరిపాలెం, పందలపాక సచివాలయ సిబ్బంది కి శిక్షణ ఇచ్చినట్లు, అలాగే గురువారం బిక్కవోలు, ఆర్ ఎస్ పేట, కొంకుదురు, ఆరికరేవుల, మెల్లూరు, ఊలపల్లి గ్రామ సచివాలయ సిబ్బందికి శిక్షణ అందించినట్లు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమానికి మాస్టర్ ట్రైనర్లుగా ఎంపీడీవో జె ఏ ఝాన్సీ, ఈవోపీఆర్డి జి భవాని, వూలపల్లి పంచాయతీ కార్యదర్శి కె రామకృష్ణ, పందలపాక-1 డిజిటల్ అసిస్టెంట్ ఎస్ సురేష్ కుమార్ ట్రైనర్లుగా వ్యవహరించినారు.


## VEDA BHARATHA PARIKRAMA YATRA

21.12.2022-21.01.2023(Pushyamasam)



I. ANDHRA PRADESH
1. Saptarushi charitable trust
2. Simhachalam
3. Annavaram
4. Yanam
5. Murumulla
6. Amalapuram
7. Ravulapalem
8. Eluru
9. Vijayawada
10. Srisailam
11. Karnool
12. Mahanandi
13. Yaganti
14. Mantralaya
15. Ahobilam
16. Nellore
17. Srikalahasti
18. Tirupathi
19. Kanchipuram
20. Eluru
21. Arunachalam
22. Chidambaram
23. Jambukeswar
24. Koyambathur

II. KERALA
25. Palakkad
26. Kalady

III. KARNATAKA
27. Sringeri
28. Murudeswar
29. Shivamogga

IV. MAHARASHTRA
30. Kolhapur
31. Mahabaleswar
32. Pune
33. Bheemashankar

V. MADHYAPRADESH
34. Maheswar
35. Omkareswar
36.Ujjain

VI. GUJARAT
37. Bhavnagar
38. Somanath
39. Dwaraka
40. Nageswar

VII. RAJASTAN
41. Udaypur
42. Jaipur

VIII. HARYANA
43. Brahmasarovar
44. Kurukshetra

IX. JAMMU&KASHMIR
45. Shankaracharya hills
46. Anantnag
47. Sindhuriver
48. Dal Lake
49. Kheer Bhavani Temple
50. Sringeri Constructed temple
51.Lalchowk

X. HIMACHAL PRADESH
52. Dharmasala

XI. UTTARAKHAND
53. Haridwar
54. Rishikesh
55. Joshimath
56. Jageswar

XII. UTTARA PRADESH
57. Naimisharanya
58. Ayodhya
59. Prayagraj
60. Mirzapur
61. Varanasi

XIII.CHATTISGARH
62. Amarkantak
63. Bilaspur
64. Raipur

XIV. ODISHA
65. Bhuvaneswar
66. Konark
67. Puri

XV. ANDHRAPRADESH
68. Sompeta
69. Itchapuram
70. Srikakulam
71. Vijayanagaram
72. Visakhapatnam

Organaised by
SAPTARUSHI CHARITABLE TRUST (26/2009)
Contact +91 94923 41294

## VEDA BHARATHA PARIKRAMA YATRA

21.12.2022-21.01.2023(Pushyamasam)

SAPTARUSHI CHARITABLE TRUST (26/2009)

Sriramnagar,peddagollapalem,sabbavaram(MD),V.S.P-531035

ROUTE MAP & DAY TO DAY SCHEDULE

| sl.no | Temples& Spiritual places | Spiritual Activites | Day & Date |
|---|---|---|---|
| 1. | Saptarushi charitable trust Simhachalam, Annavaram | Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day1 21.12.2022 Wednesday |
| 2. | Yanam, Murumulla Amalapuram, Ravulapalem | Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day2 22.12.2022 Thursday |
| 3. | Eluru, Vijayawada | Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day3 23.12.2022 Friday |
| 4. | Srisailam,Mahanandi, Yaganti,Mantralaya,Karnool | Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day4 24.12.2022 Saturday |
| 5. | Ahobilam, Nellore, Srikalahasti | Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day5 25.12.2022 Sunday |
| 6. | Tirupathi, Kanchipuram | Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day6 26.12.2022 Monday |
| 7. | Velluru, Arunachalam, Chidambaram | Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day7 27.12.2022 Tuesday |
| 8. | Jambukeswar, Koyambathur Palakkad, Kalady | Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day8 28.12.2022 Wednesday |
| 9. | Sringeri, Murudeswar, Shivamogga | Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day9 29.12.2022 Thursday |
| 10. | Kolhapur, Mahabaleswar, Bheemashankar | Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day10 30.12.2022 Friday |
| 11. | Maheswar, Omkareswar, Ujjain | Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day11 31.12.2022 Saturday |
| 12. | Nishkalnk(Bhavnagar) | Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day12 01.01.2023 Sunday |
| 13. | Somanath, Dwaraka, Nageswar | Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day13 02.01.2023 Monday |
| 14. | Udaypur | Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day14 03.01.2023 Tuesday |
| 15. | Jaipur | Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day15 04.01.2023 Wednesday |
| 16. | Brahmasarovar, Kurukshetra | Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day16 05.01.2023 Thursday |
| 17. | Jammu | Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day17 06.01.2023 Friday |

for more details 9492341294

## VEDA BHARATHA PARIKRAMA YATRA

21.12.2022-21.01.2023(Pushyamasam)

SAPTARUSHI CHARITABLE TRUST (26/2009)

Sriramnagar,peddagollapalem,sabbavaram(MD),V.S.P-531035

ROUTE MAP & DAY TO DAY SCHEDULE

| sl.no | Temples& Spiritual places | Spiritual Activites | Day & Date |
|---|---|---|---|
| 18. | Shankaracharya hills, Dal Lake Anantnag,Sindhuriver | Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day18 07.01.2023 Saturday |
| 19. | Kheer Bhavani Temple, Lalchowk,Sringeri Constructed temple | Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day19 08.01.2023 Sunday |
| 20. | Dharmasala | Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day20 09.01.2023 Monday |
| 21. | Haridwar, Rishikesh | Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day21 10.01.2023 Tuesday |
| 22. | Joshimath | Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day22 11.01.2023 Wednesday |
| 23. | Jageswar | Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day23 12.01.2023 Thursday |
| 24. | Naimisharanya, Ayodhya | Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day24 13.01.2023 Friday |
| 25. | Prayagraj, Mirzapur, Varanasi | Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day25 14.01.2023 Saturday |
| 26. | Amarkantak, Bilaspur | Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day26 15.01.2023 Sunday |
| 27. | Raipur | Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day27 16.01.2023 Monday |
| 28. | Bhuvaneswar, Konark | Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day28 17.01.2023 Tuesday |
| 29. | Puri | Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day29 18.01.2023 Wednesday |
| 30. | Sompeta, Itchapuram | Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day30 19.01.2023 Thursday |
| 31. | Srikakulam, Vijayanagaram | Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day31 20.01.2023 Friday |
| 32. | Visakhapatnam, saptarushi vedapatasala | Chaturveda parayanam's,Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day32 21.01.2023 Saturday |

for more details 9492341294

# వంటకు ఈ నూనె వాడితే.. గుండె సమస్యలు వస్తాయ్



నూనెలు మన శరీరానికి అవసరం. అవి మన బాడీకి అవసరమైన క్యాలరీలు, అవసరమైన కొవ్వులను సరఫరా చేస్తాయి. విటమిన్ ఏ, డీ, ఈ, కె వంటి కొవ్వులో కరిగే విటమిన్‌లు శరీరం గ్రహించేందుకు సహాయపడతాయ. నూనెలో ఉండే.. ఒమేగా 3 కొవ్వులు మెదడు అభివృద్ధికి, హార్మోన్ ఉత్పత్తికి, సెల్యులార్ ఆరోగ్యం, రోగనిరోధక వ్యవస్థకు మేలు చేస్తాయి. కానీ, అన్ని రకాల నూనెలు ఈ ప్రయోజనాలు ఇవ్వలేవని అంటున్నారు. ఈ రోజుల్లో చాలా మంది రిఫైన్డ్ ఆయిల్స్‌ను ఎక్కువగా వినియోగిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉపయోగించే అన్ని ఎడిబుల్ ఆయిల్స్‌లో 85 శాతం రిఫైన్డ్ ఆయిల్స్ ఉంటున్నాయి. ఇవి చౌకగా రావడమే దీనికి ముఖ్యకారణం. రిఫైన్డ్ ఆయిల్స్‌లో లో క్వాలిటీ ఉత్పత్తులు వాడతారనే విషయం చాలా మందికి తెలియదు. మన ఆరోగ్యానికి హాని చేసే కొన్ని రిఫైన్డ్ ఆయిల్స్ గురించి.. ప్రముఖ హోమియోపతి వైద్యురాలు స్మితా భోయిర్ ఇన్‌స్టాగ్రామ్ పేజ్‌లో షేర్ చేశారు. ఈ నూనెలు వాడితే.. తీవ్రమైన అనారోగ్యాలు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

రిఫైన్డ్ ఆయిల్స్ ఎలా తయారు చేస్తారు..

రిఫైన్డ్ ఆయిల్స్.. అంటే శుద్ధి చేసిన నూనెలు. ఈ పద్ధతిలో నూనె తయారీ కోసం పూర్తిగా గింజలనే వాడతారనే నమ్మకం లేదు. పెట్రోలియం బైప్రాడక్ట్ అయిన పాలిమర్ ఆయిల్ నుంచి కూడా రిఫైన్డ్ నూనెలు తయారు చేస్తారు. .రిఫైన్ ఆయిల్ తయారీలో నాలుగు ప్రధానమైన స్టేజ్‌లు ఉంటాయి. డీగమ్మింగ్, న్యూట్రలైజేషన్, బ్లీచింగ్, డియోడరైజింగ్. డీగమ్మింగ్లో ముడి చమురుల్లో ఉండే బంకలాంటి (ఫాస్ఫటైడ్స్) పదార్థాన్ని వేరు చేస్తారు. ఈ ప్రాసెస్లో హెక్సేన్ అనే కెమికల్ ఉపయోగిస్తారు. దీన్ని తర్వాతి స్టేజ్లలో తీసేసే ప్రయత్నం చేసినా కానీ ట్రేసెస్ మిగిలిపోతాయి. రెండో దశ న్యూట్రలైజేషన్. ఇందులో ఫ్యాటీ యాసిడ్స్ను తొలగిస్తారు. దీన్ని 'కెమికల్ రిఫైనింగ్' అని కూడా అంటారు. ఫాస్పరిక్ యాసిడ్తో క్రూడాయిల్ని ట్రీట్ చేశాక సోడియం హైడ్రాక్సైడ్ సొల్యూషన్తో న్యూట్రలైజ్ చేస్తారు. అప్పుడు నూనెపై నురగలాంటి పదార్థం తేలుతుంది. సెంట్రిఫ్యూజ్ విధానం ద్వారా కొన్ని మలినాలను తొలగిస్తారు. ఆ తర్వాత ఆయిల్ని డియోడరైజేషన్ చేస్తారు. ఇక్కడ 240 నుంచి 260 డిగ్రీల సెల్సియస్ టెంపరేచర్‌లో ఆయిల్ని వేడి చేసి వాసన తొలగిస్తారు. అలా ఈ నాలుగు స్టేజ్లో మరికొన్ని ట్రీట్మెంట్లు చేస్తారు. ఈ ప్రాసెస్‌లో చాలా కెమికల్స్ వాడతారు.

**ఈ రిఫైన్డ్ ఆయిల్స్.. ఆరోగ్యానికి మంచిది కాదు**

సహజమైన నూనెలను వివిధ రసాయనాలతో ట్రీట్ చేసి.. రిఫైన్డ్ ఆయిల్స్ తయారు చేస్తారని హోమియోపతి వైద్యురాలు స్మితా భోయిర్ అన్నారు. ఈ కెమికల్స్ ఆయిల్ రుచి, వాసన లేకుండా చేస్తుందని అన్నారు. రిఫైన్డ్ రైస్ బ్రాన్ ఆయిల్, వేరుశెనగ నూనె, పొద్దుతిరుగుడు నూనె,ఆవనూనె, సోయా బీన్ ఆయిల్, మొక్కజొన్న నూనె ఆరోగ్యానికి హాని చేస్తాయని హెచ్చరించారు. వంట నూనెను పరిమితికి మించి అతిగా వేడి చేసినప్పుడు విషతుల్యంగా మారుతుంది. నూనె రకాన్ని బట్టి పరిమితి ఆధారపడి ఉంటుంది. రిఫైన్డ్ ఆయిల్స్ అధిక ఉష్ణోగ్రతల వద్ద శుద్ధి చేస్తారు. దీని వల్ల.. నూనెలోని పోషకాలు నాశనం అవుతాయి. రిఫైన్డ్ ఆయిల్స్ వాడితే.. ట్రాన్స్ ఫ్యాట్స్ పెరుగుతాయి. ఇవి రక్తంలో చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్స్, ఇన్సులిన్ స్థాయని పెంచుతాయి. ట్రాన్స్ ఫ్యాట్స్ వల్ల.. శరీరంలో హెచ్‌డీఎల్ కొలెస్ట్రాల్ (మంచి కొలెస్ట్రాల్) తగ్గుతుంది. శరీరంలో మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గితే.. గుండె సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది.

ఈ సమస్యలు వస్తాయి..

రిఫైన్డ్ ఆయిల్స్ రోజూ వాడితే.. క్యాన్సర్, డయాబెటిస్ మెల్లిటస్ (డిఎమ్), జీర్ణశయ సమస్యలు, అథెరోస్క్లెరోసిస్, ఊబకాయం, పునరుత్పత్తి సమస్యలు, రోగనిరోధక సమస్యలు, అకాల మతిమరుపు (డిమెన్షియా), కాలేయ సమస్యలు, త్వరగా ముసలితనం రావడం, శరీరం లోపల వాపు (జనరలైజ్డ్ ఇన్ఫ్లమేషన్) వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని హోమియోపతి వైద్యురాలు స్మితా భోయిర్ అన్నారు.

నెయ్యి, కొబ్బరి నూనే, కోల్డ్ ప్రెస్- ఆవాల నూనె, వేరుశెనగ నూనె, నువ్వుల నూనె,

# మీ చర్మం హీరోయిన్లా మెరిసిపోవాలంటే ?



ఇటీవలి సంవత్సరాలలో శాఖాహారం బాగా ప్రాచుర్యం పొందింది. ఎక్కువ మంది ప్రజలు తమ జీవనశైలిని మరియు పర్యావరణాన్ని మెరుగుపరచుకోవడానికి శాకాహారిని ఎంచుకుంటున్నారు. ఇది వినియోగదారుల ప్రవర్తనలో మార్పుకు దారితీసింది మరియు ప్రజలు ఇప్పుడు శాఖాహార ఆహారాన్ని ఇష్టపడుతున్నారు. ఆ కోణంలో, శాకాహారి సౌందర్య ఉత్పత్తులకు కూడా ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. వాటిలో విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి సాంప్రదాయ సౌందర్య ఉత్పత్తుల కంటే ఎక్కువ ప్రభావవంతంగా ఉంటాయి. శాకాహారి బ్యూటీ ప్రొడక్ట్స్ జంతు-ఉత్పన్న పదార్థాల నుండి ఉచితం, కాబట్టి అవి చాలా సున్నితమైన చర్మ రకాలకు కూడా అనుకూలంగా ఉంటాయి.

ఎవరైనా శాకాహారి సౌందర్య సాధనాలను ఉపయోగించినప్పుడు, వారు తమ కోసం మంచి సౌందర్య ఉత్పత్తులను ఎంచుకోవడం మాత్రమే కాకుండా, పర్యావరణం మరియు జంతు సంక్షేమాన్ని మెరుగుపరుస్తారు.

క్లెన్సర్ ఫేస్ వాష్ చర్మాన్ని శుభ్రపరచడానికి మరియు మురికి, దుమ్ము, మేకప్ మరియు కాలుష్యాన్ని తొలగించడానికి ఉపయోగిస్తారు. అయినప్పటికీ, రసాయన ఆధారిత ఫేస్ వాష్‌ను ఉపయోగించినప్పుడు, ఇది చర్మం యొక్క రక్షిత అవరోధం యొక్క అనారోగ్య తొలగింపుకు దారితీస్తుంది. అందువల్ల, ఆర్గానిక్ మరియు శాకాహారి ముఖ ప్రక్షాళనను ఎంచుకోవడం వలన శుభ్రపరిచే సరైన సమతుల్యతను ప్రోత్సహిస్తుంది మరియు సహజ చర్మ రక్షణను సంరక్షిస్తుంది.

స్కిన్ పీలింగ్ మీ చర్మం ప్రకాశవంతంగా, మృదువుగా మరియు ఆరోగ్యంగా కనిపించేలా చేయడానికి ఎక్స్‌ఫోలియేషన్ మీ చర్మం ఉపరితలం నుండి చనిపోయిన చర్మ కణాలను తొలగించడంలో సహాయపడుతుంది. వెదురు, ఉప్పు లేదా బెంటోనైట్ బంకమట్టిని ఎక్స్‌ఫోలియేటర్‌లుగా ఉపయోగించడం వల్ల మీ చర్మం ఎరుపు లేదా ప్రతిచర్యల గురించి చింతించకుండా ఎక్స్‌ఫోలియేట్ చేయడంలో మీకు సహాయపడుతుంది.

టోనింగ్ టోనింగ్ చర్మ రంధ్రాలను తగ్గించడంలో సహాయపడుతుంది. కాబట్టి దుమ్ము, ధూళి, మేకప్ వంటివి చర్మంలోకి లోతుగా చేరవు. చర్మ రకాన్ని బట్టి మార్కెట్లో చాలా టోనర్లు అందుబాటులో ఉన్నాయి. కానీ చర్మంలో ఆరోగ్యకరమైన %జూం% బ్యాలెన్స్‌ను నిర్వహించడానికి రోజ్ వాటర్ వంటి సహజ పదార్థాలతో కూడిన టోనర్‌లను ఉపయోగించడం ఉత్తమం. అలాగే, మంత్రగత్తె హాజెల్ ఒక గొప్ప మొక్కల ఆధారిత పదార్థం, ఇది టోనర్‌లలో ఉపయోగించడానికి మచ్చలున్న చర్మానికి సరైనది.

సీరం సీరమ్‌లు క్రియాశీల పదార్థాలతో నిండి ఉంటాయి. అవి మీ చర్మ ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. ఇది మీ చర్మం రకం ప్రకారం ఉపయోగించవచ్చు. మొక్కల ఆధారిత హైలురోనిక్ యాసిడ్ మరియు విటమిన్ సి ఉన్న సీరమ్‌ను ఎంచుకోవడం అన్ని చర్మ రకాలకు అనువైనది. చర్మాన్ని మెరిసేలా మరియు హైడ్రేటెడ్ గా ఉంచడంలో ఇది గ్రేట్ గా సహాయపడుతుంది.

ఫేస్ మాస్కలు శాకాహారి పదార్థాలతో ప్యాక్ చేయబడిన సహజమైన మట్టి, జెల్ లేదా పీల్-ఆఫ్ ఫేస్ మాస్కలు. ఇవి చర్మ ఆరోగ్యానికి గ్రేట్ గా సహాయపడుతాయి. ఫుల్లర్స్ ఎర్త్ ఉన్న ఫేస్ మాస్కలు చాలా బాగున్నాయి. ఎందుకంటే ఈ పదార్థం చమురు మరియు ఇతర మలినాలను గ్రహించే సామర్థ్యానికి ప్రసిద్ధి చెందింది. జిడ్డు చర్మం లేదా అడ్డుపడే రంధ్రాలు ఉన్నవారికి ఉపయోగకరమైన స్కిన్ క్లెన్సర్. ఇది స్కిన్ టోన్‌ని మెరుగుపరుస్తుందని మరియు చర్మాన్ని మెరుస్తూ మరియు మృదువుగా మారుస్తుందని చెబుతారు.

# ఈ గింజలు తింటే త్వరగా బరువు తగ్గిపోతారు



తామర గింజలు, లోటస్ సీడ్స్, మఖానా, ఫాక్స్ నట్స్.. తామర గింజలకు ఎన్ని పేర్లు ఉన్నాయో అంతకు మించి ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్లు, యాంటీ ఆక్సిడెంట్లు ఈ గింజల్లో పుష్కలంగా ఉంటాయి. మఖానా తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని చెబుతుంటారు.

బరువు తగ్గిస్తాయి: తామర గింజల్లో ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. అలాగో కేలరీలు చాలా చాల తక్కువ మొత్తంలో ఉంటాయి. దాంతో పాటు పోషకాలు పుష్కలంగా లభిస్తాయి. అందుకే బరువు తగ్గాలనుకునే వారికి ఫాక్స్ నట్స్ తినాలని న్యూట్రిషనిస్టులు, జిమ్ ట్రైనర్‌లు సూచిస్తుంటారు. తామర గింజలు తినడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. త్వరగా ఆకలి వేయదు. అందుకే తక్కువ మొత్తంలో తింటారు. అలా లోటస్ సీడ్స్ బరువు తగ్గించడంలో చాలా ఎఫెక్టివ్‌గా పని చేస్తాయి.

తామర గింజల ప్రయోజనాలు: 1. పోషకాలు సమృద్ధిగా ఉంటాయి మఖానాలో అనేక పోషకాలు ఉంటాయి. ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్లు, యాంటీ ఆక్సిడెంట్లు, కాల్షియం, మెగ్నీషియం, ఐరన్, ఫాస్పరస్ తో పాటు అనేక సూక్ష్మ పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కాల్షియం ఎముకలల ఆరోగ్యానికి తోడ్పడుతుంది. అలాగే రక్తపోటును తగ్గిస్తుంది. కొలెస్ట్రాల్ తగ్గించడంలో సహాయపడతుంది. మెగ్నీషియం శరీరంలో విస్తృతమైన జీవక్రియ ప్రతిచర్యలకు అవసరం.

2. యాంటీ ఆక్సిడెంట్లు తామర గింజల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరించడంలో, ఆక్సీకరణ ఒత్తిడిని నిరోధించడంలో సహాయపడతాయి. మఖానాలో గల్లిక్ యాసిడ్, క్లోరోజెనిక్ యాసిడ్, ఎఫికాటెచిన్ వంటి నిర్దిష్ట యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. గుండె జబ్బులు, క్యాన్సర్, టైప్-2 డయాబెటిస్ వంటి దీర్ఘకాలిక పరిస్థితుల నుండి రక్షిస్తాయి.

3. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తాయి ఫాక్స్ నట్స్ మెరుగైన బ్లడ్ షుగర్ నిర్వహణకు తోడ్పడతాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. యాంటీ ఆక్సిడెంట్స్ ఎంజైమ్ లను పెంచుతాయి. మఖానా విత్తనాల్లోని పోషకాలు ఇన్సులిన్ స్థాయిలను మెరుగుపరుస్తుందని అధ్యయనాల్లో తేలింది.

4. యాంటీ ఏజింగ్ మఖానాలో కనిపించే కొన్ని సమ్మేళనాలు శక్తివంతమైన యాంటీ ఏజింగ్ లక్షణాలను కలిగి ఉంటాయి. తామర గింజల్లో గ్లూటమైన, సిస్టీన్, ఆర్జినైన్, మెథియోనిన్ వంటి యాంటీ ఏజింగ్ లక్షణాలు ఉంటాయి.

# కాళ్లకు సాక్స్ వేసుకుని నిద్రపోతే.. ఎన్ని లాభాలో తెలుసా..?



శీతాకాలం.. రాత్రిపూట చలి తట్టుకోలేక చాలా మంది సాక్స్ వేసుకుని నిద్రపోతూ ఉంటారు. కాళ్ల పగుళ్ల సమస్య ఉన్నా కాళ్లకు సాక్స్ ధరించి పడుకుంటారు. నిద్రపోయేప్పుడు సాక్స్ వేసుకుంటే శరీరం వేడెక్కుతుందని, నిద్ర సరిగ్గా పట్టదని, మధ్యరాత్రిలో మెలకువ వస్తుందని చాలా మంది అనుకుంటారు.. కానీ, ఇవన్నీ అపోహలే అని నిపుణులు చెబుతున్నారు. నిజానికి, రాత్రిపూట సాక్స్‌లు వేసుకుంటే.. శరీరం ఉష్ణోగ్రతను నియంత్రించడానికి పనిచేస్తుందని చెబుతున్నారు. నిద్రపోయే సమయంలో కాళ్లకు సాక్సులు వేసుకుంటే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని అంటున్నారు.

**రక్తప్రసరణ మెరుగవుతుంది..** కాళ్లకు సాక్స్ వేసుకుని నిద్రపోతే శరీరంలో రక్త ప్రసరణ మెరుగుపడుతుందని క్లీవ్‌ల్యాండ్ క్లినిక్ నివేదిక వెల్లడించింది. శరీరంలో రక్త ప్రసరణ మెరుగ్గా ఉంటే.. అన్ని అవయవాలకు రక్తం, ఆక్సిజన్ సరఫరా మెరుగుపడుతుంది. తద్వారా మన గుండె, ఊపిరితిత్తులు, కండరాల ఆరోగ్యానికి మేలు జరుగుతుంది.

**త్వరగా నిద్రపడుతుంది..** ఈ రోజుల్లో చాలా మంది నిద్రలేమి సమస్యతో బాధపడుతున్నారు. బెడ్ మీద పడుకుని నిద్రరాక.. అటూఇటూ కదులుతూ ఉంటారు. ఇలాంటి వారు సాక్స్ వేసుకుని నిద్రపోతే మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. సాక్స్ ధరించి నిద్రించే వారికి.. నిద్ర సమస్యలు తక్కువగా ఉంటాయి, అలాగే వాళ్లకు చాలా త్వరగా నిద్రపడుతుంది. సాక్స్ వేసుకుని నిద్రపోతే.. డిస్టల్ వాసోడైలేషన్ ప్రక్రియకు ప్రయోజనకరంగా ఉంటుంది. దీని వల్ల చేతులు, కాళ్లకు రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. కోర్ ఉష్ణోగ్రతను తగ్గిస్తుంది. నిద్రకు ఉపక్రమించిన వెంటనే... నిద్రలోకి జారుకుంటారు.

**మెనోపాజ్ హాట్ ఫ్లాషెస్‌ను నుంచి రిలీఫ్ ఉంటుంది..** మెనోపాజ్ సమయంలో.. చాలా మంది మహిళలను వేడి ఆవిర్లు ఇబ్బంది పెడుతూ ఉంటాయి. రాత్రి సమయంలో మెనోపాజ్ హాట్ ఫ్లాషెస్ శరీర ఉష్ణోగ్రతను పెంచుతాయి. చాలా మంది సాక్స్ వేసుకని పడుకుంటే.. బాడీ టెంపరేచర్ పెరుగుతుందనే.. భావనలో ఉంటారు. కానీ, వెచ్చని పాదాలు రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి, ఇది శరీర ఉష్ణోగ్రతను స్థిరీకరిస్తుంది. మెనోపాజ్ హాట్ ఫ్లాషెస్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది.

**రేనాడ్స్ సిండ్రోమ్..** రేనాడ్స్ సిండ్రోమ్‌లో.. చలి కారణంగా చేతులు, పాదాల ధమనుల సంకోచం వల్ల తిమ్మిరిగా ఉంటాయి. కాళ్లకు సాక్స్ వేసుకుని నిద్రపోతే.. చలిని తట్టుకోవచ్చు, మరియు రేనాడ్స్ సిండ్రోమ్ లక్షణాలను తగ్గించవచ్చు.

**పాదాల పగుళ్లకు చెక్..** శీతాకాలం చలి, చల్లని గాలి కారణంగా.. చర్మం పొడి బారి పాదల పగుళ్ల సమస్య ఎక్కువగా ఉంటుంది. ఈ సమస్యకు చెక్ పెట్టడానికి పాదాలకు నూనె లేదా మాయిచ్చరైజర్ అప్లై చేసి.. సాక్స్ వేసుకోండి. సాక్స్ తేమను నిలపడానికి సహాయపడతాయి. దీని వల్ల మీ చర్మం మృదువుగా మారుతుంది.

**ఈ జాగ్రత్తలు తీసుకోండి..**

మీరు మరీ టైట్‌గా ఉండే సాక్స్‌లు వేసుకుంటే.. రక్తప్రసరణకు ఆటంకం కలుగుతుంది.

సాక్స్‌లు శుభ్రంగా ఉండేలా చూసుకోండి. మురికి సాక్స్‌లు వేసుకుంటే, ఇన్ఫెక్షన్స్ వచ్చే అవకాశం ఉంది.

వదులుగా, శుభ్రంగా ఉండే సాక్స్‌లు మాత్రమే వేసుకోవాలి.

# ఇలా చేస్తే కళ్ళు బాగా కనిపిస్తాయట..



ఈ రోజుల్లో స్క్రీన్ టైమ్ అనేది చాలా బాధపెట్టే విషయం. యువత ల్యాప్‌టాప్స్, స్మార్ట్‌ఫోన్స్, టెలివిజన్, ఇతర గ్యాడెట్స్ వంటి పరికరాలను అతక్కుని ఎక్కువ సమయం గడుపుతున్నారు. ఇది కంటి చూపు సమస్యలకి కారణమవుతుంది. అయినప్పటికీ, 20-20-20 ఫార్ములా ఐ డాక్టర్స్ ఎక్కువగా ఇది ఫాలో అవ్వమని చెబుతారు. కాబట్టి, సాధారణంగా ప్రతి 20 నిమిషాల స్క్రీన్ టైమ్ తర్వాత మీ నుండి 20 అడుగుల దూరంలో ఉన్న ప్రదేశంలో 20 సెకన్ల పాటు దూరంగా ఉండేలా చూసుకోండి. చెట్టు వంటి దూరంగా కనిపించే వస్తువును కిటికీలోంచి చూడండని చెబుతున్నారు.

బ్లూ కట్ లెన్స్..

మీరు గ్యాడ్జెట్స్ ఎక్కువగా వాడుతుంటే, బ్లూ లైట్ బ్లాకర్ లెన్స్, బ్లూ కట్ లెన్స్‌లను వాడడం మంచిది. ఇవి ప్రత్యేకమైన పూత కలిగి, హానికరమైన హై ఎనర్జీ బ్లూ లైట్, యూవీ కిరణాలను కళ్ళలోకి ప్రవేశించకుండా అడ్డుకుంటాయి. అదే విధంగా ఫ్యాషన్ యాక్సెసరీగా భావించే సన్ గ్లాసెస్ సూర్యుని అతినీలలోహిత కిరణాల నుండి మీ కళ్ళను రక్షిస్తాయి. సన్‌గ్లాసెస్ కొనేటప్పుడు 99 నుంచి 100 శాతం యూవీఏ, యూవీబి ఎక్స్‌పోజర్‌ని తగ్గించే వాటిని కొనడం మర్చిపోవద్దు.

**ఏం తినాలి..** క్యారెట్స్ కంటి చూపుకు మంచివని చిన్నప్పట్నుంచి చెబుతూనే ఉన్నారు. అయినప్పటికీ, పండ్లు, కూరగాయలతో ఉన్న ఆహారం తీసుకోవడం, ముఖ్యంగా బచ్చలికూర, కాలే, కొల్లార్డ్ గ్రీన్స్ వంటి ముదురు ఆకుపచ్చ కూరగాయలు, కంటి చూపును పెంచేందుకు చాలా ముఖ్యమైనవి. అదనంగా, సాల్మన్, లేక్ ట్రౌట్, మాకెరెల్, సార్డినెస్, ట్యూనా, హాలిబట్ వంటి ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉండే చల్లని నీటి చేపలను తినడం కూడా ఆరోగ్యానికి మంచిది.

**ఈ సమస్యలకి దూరంగా..** శారీరకంగా చురుగ్గా ఉండడం వల్ల ప్రారంభ, మచ్చల క్షీణత, అలాగే తక్కువ రక్తపోటు, వాపు, ఆక్సీకరణ ఒత్తిడి, ముఖ్యంగా దాదాపు ప్రతి దీర్ఘకాలిక అనారోగ్యం తక్కువ రేట్లు అభివృద్ధి చెందే ప్రమాదం తక్కువగా ఉంది. ఏరోబిక్ వర్కౌట్ మంచి రిలీఫ్‌ని ఇస్తుంది. కాబట్టి ఆరోగ్యకరమైన బ్రెయిన్ మీకు చూసేందుకు, గమనించేందుకు సాయపడుతుంది.

**కోల్డ్ కంప్రెస్..** ఐ కేర్, వెల్‌నెస్ చెక్‌లిస్ట్‌లో బాగంగా, మీ కళ్ళు ప్రతి రోజూ తాజాగా ఉండేందుకు కోల్డ్ కంప్రెస్‌లు మంచి పరిష్కారం. గాలి నాణ్యత తక్కువగా ఉన్నప్పుడు చలికాలంలో ఎక్కువగా ఉపయోగపడుతుంది. రిఫ్రిజిరేటర్‌లో ఉన్న కంప్రెస్డ్ మాస్క్‌ని వాడడం వల్ల అలసట తగ్గుతుంది. పొడి కళ్ళు, తలనొప్పి, నిద్రలేమి ట్రీట్‌మెంట్‌కి కూడా ఇది బాగా సాయపడుతుంది.

# అందరూ నిర్లక్ష్యం వహించే ఇది చాలా ప్రమాదకరం



శరీరంలో యూరిక్ యాసిడ్ పెరిగిందంటే అర్థం శరీరం నంచి విష పదార్థాలు బయటకు వెళ్లలేకపోతున్నారని అర్థం. యూరిక్ యాసిడ్ పెరిగితే..పలు అనారోగ్య సమస్యలు దారి తీస్తుంది. కొన్ని వస్తువులు తినడం ద్వారా యూరిక్ యాసిడ్ నియంత్రించుకోవచ్చు.

యూరిక్ యాసిడ్ స్థాయి ఎప్పుడూ మనిషి శరీరంలో నియంత్రణలో ఉండాలి. తగిన మోతాదులో లేకపోతే వివిధ రకాల సమస్యలు వెంటాడుతాయి. శరీరం నుంచి విష పదార్థాల తొలగింపు ప్రక్రియ సరిగ్గా లేకుంటే..యూరిక్ యాసిడ్ పెరిగిపోతుంది. ఫలితంగా వివిధ రకాల సమస్యలు తలెత్తుతున్నాయి. సరైన డైట్ క్రమపద్ధతిలో ఉంటే యూరిక్ యాసిడ్ నియంత్రణలో ఉంటుంది. ఎలాంటి ఆహార పదార్థాలు తీసుకుంటే యూరిక్ యాసిడ్ నియంత్రణలో ఉంటుందో తెలుసుకుందాం..

ఫైబర్ అధికంగా ఉండే ఆహార పదార్థాల్ని ఎంచుకోవాలి. క్రమం తప్పకుండా డైట్‌లో భాగంగా చేసుకోవాలి. బ్రోకలీ, అనపకాయ, వాము, తృణ ధాన్యాల్ని తినడం వల్ల యూరిక్ యాసిడ్ తగ్గుతుంది. ఇక రెండవది పండ్లు, కూరగాయలు. ఇవి తినడం వల్ల కూడా యూరిక్ యాసిడ్ నియంత్రణలో ఉంటుంది. అందుకే ప్రతిరోజూ మీ డైట్‌లో పండ్లు తప్పకుండా ఉండేట్టు చూసుకోవాలి. అంతేకాకుండా కూరగాయలు కూడా మంచి ఫలితాలనిస్తాయి. పాలకూర, మటర్, కాలిఫ్లవర్, టొమాటో వంటి కూరగాయలు తప్పకుండా తీసుకోవాలి.

# అర్హత కలిగిన వారికి మాత్రమే ఓటు హక్కు కల్పించాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఉమ్మడి విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం పట్టభద్రుల నియోజకవర్గం ముసాయిదా ఓటర్ల జాబితాలో నిరక్షరాస్యుల పేర్లు నమోదు అయ్యాయి. జిల్లాలో 44 పోలింగ్ బూతులు ఏర్పాటు చేశారు. ప్రతి ముసాయిదా ఓటర్ల జాబితాలోను ఎన్నికల నిబంధనలో పేర్కొన్నట్లు పుట్టిన తేదీ, విద్యార్హత వంటివి స్పష్టంగా లేవు. అనేక లోపాలతో ఓటర్లు జాబితా వుంది. సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఇలాంటి లోపాలు జరిగాయి. దీనిని బిఎల్ఒ స్థాయిలో పర్యవేక్షణ వేసి అర్హత కలిగిన వారికి మాత్రమే ఓటు హక్కు కల్పించాలని కోరుతున్నాము.

ముసాయిదా ఓటరు జాబితాలో ఒకరి పేరు రెండు నుండి నాలుగు సార్లు వచ్చాయి. అనకాపల్లి జిల్లాలో చదువుకోలేని, 5, 6, 7, 10వ తరగతి, ఇంటర్, పాలిటెక్నికల్ డిప్లమో సర్టిఫికేట్లపై కూడా పట్టభద్రుల ఓటర్లుగా నమోదు చేశారు. అనర్హత కలిగిన ఓటర్లును జాబితా నుంచి తొలగించాలని సిపిఎం అనకాపల్లి జిల్లా కమిటీ కోరుతుంది. ఓటర్ నమోదు చివరి రోజైన నవంబర్ 7న అధిక మొత్తంలో నమోదు చేసిన ఓట్లపై ప్రత్యేక విచారణ జరిపించాలని మనవి చేస్తున్నాము. ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి జాబితాలోని పొరపాట్లును సంపూర్ణంగా సరిచేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

అనకాపల్లి జిల్లాలో వివిధ చోట్ల ముసాయిదాలోని పొరపాట్లును, అనర్హత ఓట్లును మీ దృష్టికి తీసుకొస్తున్నాము.

ఉదా : వి.మాడుగుల పోలింగ్ బూత్ నెంబర్ 160లో ముసాయిదా ఓటర్ల జాబితాలోని సీరియల్ నెంబర్ 501, 516, 716, 720, 722లో ఐదుగురి విద్యార్హతలు 10వ తరగతిగా నమోదు చేశారు.

ఎస్.రాయవరం పోలింగ్ బూత్ నెంబర్ 188 లో ముసాయిదా ఓటర్ల జాబితాలోని సీరియల్ నెంబర్లు 447, 530, 640, 662 ఈ నలుగురి విద్యార్హత 5వ తరగతిగా పొందుపర్చారు. ప్రతి పోలింగ్ బూత్‌లోను ఇలాంటి అనర్హత కలిగిన ఓట్లు కనీసంగా 20 నుండి 40 వరకు వుంటున్నాయి.

డిప్లమో చేసిన వారిని కూడా ఓటర్లుగా నమోదు చేశారు. ఉదా : మాకవరపాలెం పోలింగ్ బూత్ నెంబర్ 180లో సీరియల్ నెంబర్స్ 10, 63, 72, 87, 178 ఇలానే 21 ఓట్లు, 181 పోలింగ్ బూత్‌లోని సీరియల్ నెంబర్ 39, 57, 79, 81 ఇలా 45 ఓట్లు డిప్లమో చేసినవారిని ఓట్లరుగా నమోదు చేశారు. 180, 181 పోలింగ్ బూత్‌ల్లో మొత్తం 66 ఓట్లు వున్నాయి. జిల్లాలో ఈ తరహా ఓటర్లు జిల్లా మొత్తంగా వేల సంఖ్యలో నమోదు అయ్యారు. కావున డిప్లమో అర్హత కలిగిన ఓటర్లపై సమగ్రమైన విచారణ జరిపి వారిని తొలగించాలి.

ఒకే వ్యక్తికి 2 నుండి 5 ఓట్లు కలిగిన వారు అత్యధికంగా వున్నారు. ఉదా : కోటవురట్ల పోలింగ్ బూత్ నెంబరు 179 లోని సీరియల్ నెంబర్ 955, 957 జవ్వాది రాజేష్ పేర్లు రెండు సార్లు నమోదు అయ్యాయి. 941, 942, 943లో రొంగలి నాగేశ్వరరావు పేరు మూడు సార్లు నమోదు అయ్యాయి. ప్రతి పోలింగ్ బూత్‌లో ఇదే విధంగా ఒకరి పేరే రెండు నుండి 6 సార్లు నమోదు అయ్యాయి.

అర్హత ఉండి గెజిటెడ్ సంతకంతో ఆఫ్ లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారిని ఓటర్లుగా నమోదు చేయలేదు. ఉదా : అనకాపల్లి పట్టణంలో 82వ వార్డులో ఎం.బి టవర్స్, డోర్ నెం. 3-3-31లో ప్లాట్ నెంబర్ 5 కి చెందిన శృంగవరపు రమేష్ మండల ఎన్నికల అధికారికి దరఖాస్తు చేసుకున్నారు. అన్ని సరిగ్గా వున్నాయని ఎన్నికల అధికారి ఎకనాలెడ్జిమెంట్ కూడా ఇచ్చారు. అయినా ఆయన పేరు ఓటర్లు జాబితాలో నమోదు చేయలేదు. ఇటువంటి అర్హత కలిగిన ఓట్లు అనేకం ఓటర్లుగా నమోదు చేయలేదు.

ఆన్ లైన్‌లో నమోదు అయిన ఎక్కువ దరఖాస్తులను బిఎల్ఓలు వెరిఫికేషన్ చేయలేదు. దీని కారణం చివరి రోజు ఎక్కువ మొత్తంలో అనర్హత కలిగిన వారు ఓటర్లుగా నమోదు అయ్యారు.

కావున పై అంశాలన్నింటిని పరిశీలించి సమగ్ర విచారణ జరిపి పొరపాట్లును సరిచేయాలని, అనర్హులను తొలగించాలని, అర్హులను ఓటర్‌గా నమోదు చేయాలని కోరుతున్నాము.

# ప్రభుత్వం మద్దతు ధరకే ధాన్యం కొనుగోలు చేయాలి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలి అనే నినాదంతో జరుగుతున్న రైతు ఉద్యమంలో భాగంగా ఈరోజు అనగా తే 8 12 గురువారం మధ్యహనం 12 గంటలకు రైతు కూలీ సంఘం కార్యాలయం (బైపాస్ కాలనీ) పార్వతీపురం నందు సమావేశం జరుగుతుంది. ఇప్పటివరకు జరిగిన రెండు కార్యక్రమాల జరుపుకున్న మనం, తదుపరి కార్యాచరణ జరుపటకు రైతు,సంఘాల,రాజకీయ పార్టీల ప్రతినిధులుతో సమావేశము జరుగుతుంది. అధికారులు చెప్తున్న ప్రకారం ప్రస్తుతం ధాన్యం సేకరణ ఏ విధంగా ఉంది,రైతులకు అండగా ఉద్యమ అవసరాలు ఏవిధంగా ఉండలనే అనే అంశంపై చర్చించి కార్యాచరణను ప్రకటిస్తాం. కావున ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరూ సకాలంలో హాజరు కావలసిందిగా విజ్ఞప్తి చేసుకుంటున్నాను.

# 11న మిజోరం గవర్నర్ హరిబాబు రాక

విజయనగరం: ఈ నెల 11వ తేదీన మిజోరం గవర్నర్ డాక్టర్ కంభంపాటి హరిబాబు కొత్తవలస రానున్నట్లు, శ్రీ గురుదేవా ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ ఆర్.జగదీష్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ట్రస్టులో జరిగే వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు, గవర్నర్ ఆదివారం ఉదయం 11 గంటలకు ట్రస్టుకు చేరుకుంటారని, 11.10కి వంద పడకల కేన్సర్ ఆసుపత్రికి (పేలియేటివ్ క్రిటికల్ కేర్‌సెంటర్) శంకుస్థాపన చేస్తారని తెలిపారు. ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన అత్యాధునిక ఆర్థోపెడిక్ ఆపరేషన్ థియేటర్‌ను ప్రారంభించి, అనంతరం జరిగే సభలో పాల్గొంటారని జగదీష్ తెలిపారు.

# నిషేధిత ప్లాస్టిక్ యూనిట్లకు ప్రత్యామ్నాయ మార్గాలు

న్యూఢిల్లీ: నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ తయారీ యూనిట్లకు ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించేలా కేంద్ర ప్రభుత్వం ఎంఎస్ఎంఈ మంత్రిత్వశాఖ ద్వారా పలు పథకాలు అందిస్తోందని కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి అశ్వినీ కుమార్ చౌబే తెలిపారు. ఈ అంశంపై రాజ్యసభలో గురువారం శ్రీ విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా బదులిచ్చారు. నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ తయారు చేసే సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు సాంకేతిక అభివృద్ధి, అవగాహన, మార్కెటింగ్, మౌలిక సదుపాయాలు కల్పన వంటి ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ తయారీని నిషేధిస్తూ 2021 ఆగస్టు 12న ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ 2022 జూలై 1 నుంచి ఆ ఆదేశాలను అమలు చేసినట్లు తెలిపారు. అయితే ప్రత్యామ్నాయ యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు తయారీదార్లకు కొంత సమయం ఇచ్చాం. ప్రత్యమ్నాయ యూనిట్లు ఏర్పాటు ద్వారా కొత్త వ్యాపార మార్గాలు, కొత్త ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ప్రత్యమ్నాయ యూనిట్లు ఏర్పాటు చేసుకుంటున్న నిషేధిత ప్లాస్టిక్ తయారీ యూనిట్లుకు జీఎస్టీ రేట్లు సర్దుబాటు చేయాలని కోరుతూ జీఎస్టీ కౌన్సిల్ సెక్రటేరియట్ సూచించినట్లు మంత్రి వెల్లడించారు.

# ఖేలో ఇండియాతో క్రీడల అభివృద్ధి

న్యూఢిల్లీ: ఖేలో ఇండియా పథకంలో భాగంగా ఖేలో ఇండియా యూత్ గేమ్స్, ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్, ఖేలో ఇండియా వింటర్ గేమ్స్ ప్రతి ఏటా నిర్వహిస్తూ ఆయా రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల్లో క్రీడలు, వాటికి సంబంధించిన మౌలిక సదుపాయాల అభివృద్ధికి సహకరిస్తున్నట్లు కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడలు శాఖ మంత్రి శ్రీ అనురాగ్ సింగ్ ఠాకూర్ వెల్లడించారు. రాజ్యసభలో గురువారం శ్రీ విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా బదులిస్తూ, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఖేలో ఇండియా క్రీడా పోటీలు నిర్వహించడం క్రీడల అభివృద్ధిలో మైలురాయి అన్నారు. క్రీడా పోటీలు ద్వారా క్రీడల సంస్కృతి బలపడటంతో పాటు ఆయా రాష్ట్రాల్లో మౌలిక సదుపాయాలు కూడా అభివృద్ధి చెందుతాయని అన్నారు. క్రీడలు, వాటి అభివృద్ధి, వివిధ రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల మధ్య ఆరోగ్యకరమైన పోటీ, మౌలిక సదుపాయాల కల్పన రాష్ట్రాలకు సంబంధించిన అంశం. కేంద్రం క్రీడలకు సంబంధించి కేవలం సహకారం మాత్రమే అందిస్తుందని అన్నారు.

# తూర్పుగోదావరి జిల్లాలో నేడు, రేపు రాష్ట్ర ప్రెస్ అకాడమి ఛైర్మన్ పర్యటన

కాకినాడ, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు ఈ నెల 9, 10 తేదీలలో కాకినాడ జిల్లాలో పర్యటిస్తారు. ఆయన 9వ తేదీ రాత్రి 8-30 గంటలకు అమలాపురం నుండి కాకినాడ చేరుకుని ఆర్ అండ్ బి అతిథి గృహంలో బసచేస్తారు. 10వ తేదీ ఉదయం 9 గంటల వరకూ అతిధి గృహంలో సందర్శనకు విచ్చేసే మీడియా ప్రతినిధులను కలుసుకుని, తదుపరి ఉదయం 10 గంటలకు బెండపూడి జిల్లా పరిషత్ హైస్కూల్ సందర్శించి ఇంగ్లీష్ మీడియం విద్యార్థులతో ఇంటర్ యాక్షన్ కార్యక్రమంలో పాల్గొంటారు. తదుపరి మధ్యాహ్న భోజనానంతరం విశాఖపట్నం జిల్లా పర్యటనకు వెళతారు. ఈ పర్యటనలో ఆయన వెంట అకాడమీ కార్యదర్శి యం.బాలగంగాధర తిలక్ కూడా పాల్గొంటారు.

# ట్రాన్స్‌విమెన్ టీచర్ తొలగించిన ఘటనపై తీవ్రంగా స్పందించిన మహిళా కమిషన్

లఖీంపూర్ ఖేరి: ట్రాన్స్‌విమెన్ టీచర్‌ను విధుల నుంచి తొలగించిన ఘటనపై జాతీయ మహిళా కమిషన్ తీవ్రంగా స్పందించింది. ఈ ఘటనపై విచారణ జరిపించాలంటూ చీఫ్ సెక్రటరీకి లేఖ రాసింది. ఉత్తరప్రదేశ్‌లోని లఖీంపూర్ ఖేరీలో జరిగిందీ ఘటన. టీచర్ లింగమార్పిడి మహిళ అన్న ఒకే ఒక్క కారణంతో స్కూలు యాజమాన్యం ఆమెను విధుల నుంచి తొలగించినట్టు ఆరోపణలున్నాయి.విషయం కాస్తా జాతీయ మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ రేఖా శర్మ దృష్టికి రావడంతో ఆమె తీవ్రంగా స్పందించారు. వెంటనే యూపీ ముఖ్య కార్యదర్శికి లేఖ రాస్తూ ఈ ఘటనపై విచారణ జరిపించాలని ఆదేశించారు. బాధిత ట్రాన్స్‌విమెన్‌పై స్కూలు అధికారులు చేసిన ఆరోపణలు నిజమని తేలితే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కేసులో ఎలాంటి చర్యలు తీసుకున్నదీ వారం రోజుల్లో తమకు తెలియజేయాలని ఆదేశించారు. లేఖ కాపీని లఖీంపూర్ ఖేరీ కలెక్టర్‌కు కూడా పంపారు.మరోవైపు, ట్రాన్స్ విమెన్ కారణంగానే టీచర్‌ను విధుల నుంచి తొలగించినట్టు వచ్చిన ఆరోపణలను స్కూలు యాజమాన్యం ఖండించింది. విధుల్లో ఆమె అసమర్థత కారణంగానే తొలగించినట్టు పేర్కొంది. లింగమార్పిడి చేయించుకున్న వ్యక్తులపై వివక్షను రూపుమాపడంతోపాటు, వారికి కూడా అన్ని రంగాల్లోనూ సమాన అవకాశాలను కల్పించేందుకు కేంద్రం 2019లో లింగమార్పిడి వ్యక్తుల (హక్కుల రక్షణ) చట్టాన్ని తీసుకొచ్చింది.

# చేనేత, జౌళి శాఖలో ఉద్యోగాలకు ఆహ్వానం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జాతీయ చేనేత అభివృద్ధి పథకం క్రింద శ్రీకాకుళం జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ క్రింద టెక్స్ టైల్ డిజైనర్ పోస్ట్ కు 3 ఖాళీలు, క్లస్టర్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ 3 ఖాళీలలో తాత్కాలిక పద్ధతిన పని చేయుటకు అర్హత, ఆసక్తి గల అభ్యర్థుల నుండి ధరఖాస్తులు కోరుచున్నట్లు చేనేత జౌళి శాఖ కమిషనర్ తెలియజేశారు. సదరు దరఖాస్తులు కమీషనర్ చేనేత జౌళి శాఖ, 4వ అంతస్తు, హెచ్ సి కార్పొరేట్ బిల్డింగ్, ఆటో నగర్, మంగళగిరి (ఎం), గుంటూరు జిల్లా, పిన్ : 522503 చిరునామాకు ఈ ప్రకటన ప్రచురించిన తేది నుండి 21 రోజుల లోపు అందజేయాలన్నారు. మరింత సమాచారం కొరకు Mps://www.aphandtax.gov.in లో తెలుసుకోవచ్చు అన్నారు.

# జీ20 వేదికపై మన సంస్కృతిని చాటుతాం

న్యూఢిల్లీ: భారతీయ సంస్కృతి, వారసత్వాన్ని ప్రచారం చేసేందుకు జీ20 వేదికను వినియోగిస్తామని సాంస్కృతిక శాఖ సహాయ మంత్రి మీనాక్షి లేఖి వెల్లడించారు. రాజ్యసభలో గురువారం ప్రశ్నోత్తరాల సమయంలో వైఎస్సార్సీపీ సభ్యులు శ్రీ వి.విజయసాయి రెడ్డి అడిగిన పలు ప్రశ్నలకు ఆమె జవాబిస్తూ ఈ విషయం తెలిపారు. భారతీయ సంస్కృతి, ప్రాచీన సంస్కృతి పరిరక్షణకు, చోరీకి గురై దేశం నుంచి తరలిపోయిన ప్రాచీన కళాఖండాలను తిరిగి వెనక్కి రప్పించడానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటోంది? అలాగే జీ20 వేదికగా భారత సంస్కృతి, సాంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పేందుకు ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా? అని విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నలకు మంత్రి సవివరంగా సమాధానాలు చెప్పారు.

జీ20 వేదికపై భారతీయ సంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబచేసే దిశగా ప్రభుత్వం జీ20 భాగస్వామ్య దేశాలన్నింటితోను సంప్రదింపులు జరుతున్నట్లు మంత్రి మీనాక్షి లేఖి తెలిపారు. చోరీకి గురైన ప్రాచీన కళాఖండాలను తిరిగి దేశాలను రప్పించే విషయంలో యునెస్కో ఒడంబడికకు లోబడి కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ ఒడంబడికపై సంతకాలు చేసిన రెండు దేశాల మధ్య ఆయా దేశాల వారసత్వ సంపదను పర్సపరం కాపాడాలి. దీనికి సంబంధించి ఇటీవలే స్కాట్‌లాండ్ విదేశాంగ మంత్రితో చర్చలు జరిపినట్లు చెప్పారు. అలాగే వివిధ దేశాల ప్రతినిధులతో సంప్రదింపులు కొనసాగుతున్నాయి. ఇదో నిరంతర ప్రక్రియ. చోరీకి గురై విదేశాలకు తరలిపోయిన కళాఖండాలను తిరిగి వెనక్కి రప్పించే ప్రక్రియలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నట్లు మంత్రి తెలిపారు. చోరీకి గురైన కళాఖండాలకు సంబంధించి సరైన వివరాలు లేకపోవడం, చోరీ జరిగినట్లు రిపోర్టు కాకపోవడం వంటి తగిన డాక్యుమెంట్ ఆధారాలు లభ్యం కానందున ఈ ప్రక్రియలో జాప్యం చోటు చేసుకుంటున్నట్లు మంత్రి వివరించారు.

# సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు అధికారులు కృషిచేయాలి

కాకినాడ, (విశాఖ సమాచారమ్): సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు అధికారులు ప్రత్యేకంగా కృషిచేయాలని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం అమరావతి నుంచి రాష్ట్ర ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి విజయ్ కుమార్ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (ఎస్.డీ.జీ గోల్స్) పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్లా.. వైద్య ఆరోగ్యం, స్త్రీ శిశు మహిళా సంక్షేమం, మున్సిపల్ కార్పొరేషన్ తదితర శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. గర్భిణీలకు రక్త హీనత పరీక్షలు, కిశోర బాలికలు, విద్యార్థులు , చిన్నారులలో బరువు తక్కువ లోపం, మరుగుదొడ్ల సౌకర్యం, డ్రాపౌట్ విద్యార్థుల సంఖ్య, స్పందన అర్జీలు పరిష్కారం, మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాలపై పురోగతిని కమిషనర్ విజయ్ కుమార్ కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. అనంతరం జిల్లా కలెక్టరు కృతికా శుక్లా అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు అధికారులు ప్రత్యేక కృషి చేయాలన్నారు. రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులు నిర్దేశించిన గడువులోగా ఎస్.డీ.జీ గోల్స్ సాధించే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టరు అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఎం.శాంతి ప్రభ, ఐసీడీఎస్ పీడీ కె.ప్రవీణ, కాకినాడ నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ సీహెచ్ నాగ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# కోన శశిధర్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

కాకినాడ, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కోన శశిధర్ గురువారం అమరావతి నుంచి జగనన్న స్వచ్ఛ సంకల్పం, ప్రభుత్వ ప్రాధాన్య భవనాలు, స్వామిత్వ, ఓడీఎఫ్ ప్లస్ గ్రామాలు, ఉపాధి హామీ పథకం తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా.. పంచాయతీ, గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందించడానికి ప్రభుత్వం అమలు చేస్తున్నజగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమం పటిష్టంగా అమలయ్యేలా చూడాలన్నారు. చెత్త నుంచి సంపద కేంద్రాల ఏర్పాటును వేగవంతం చేయాలని కలెక్టరు అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ప్రాధాన్య భవన నిర్మాణాలైన రైతు భరోసా కేంద్రాలు, గ్రామ సచివాలయాలు, విలేజ్ హెల్త్ క్లినిక్స్, డిజిటల్ లైబ్రరీల నిర్మాణాలలో పురోగతి కనిపించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డీపీవో విక్టర్, పంచాయతీరాజ్ ఎస్ఈ ఎం.శ్రీనివాసు, గ్రామీణ నీటి సరఫరా ఎస్ఈ ఎం.శ్రీనివాసు, కాకినాడ, పెద్దాపురం డీఎల్‌డీవోలు పి.నారాయణమూర్తి, కేఎన్‌వీ ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కనకమహాలక్ష్మికి కలశ పంచామృత అభిషేకాలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): కసింకోట మండలం కసింకోట గవరపేట వీధిలో వెలిసిన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాస మహోత్సవంలో భాగంగా మూడవ గురువారం నాడు శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారికి 101 కలశ పంచామృత అభిషేకాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎం.వి.ఆర్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ ముత్యాల వెంకటేశ్వరరావు సతీమణి ముత్యాల సూర్య కుమారి తనయుడు ముత్యాల సతీషు విచ్చేశారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యులు మేళతాళాలతో పూర్ణకుంభంతో వేదమంత్రాలు మధ్య స్వాగతం పలికారు. అనంతరం శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారికి ముత్యాల సూర్య కుమారి సతీష్ బాబు చేతుల మీదుగా అమ్మవారికి అభిషేకాలు అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగాఆలయ కమిటీ సభ్యులు అమ్మవారి చిత్రపటాన్ని అమ్మవారి తీర్థప్రసాదాలు వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ కనకమాలక్ష్మి అమ్మవారి కమిటీ సభ్యులు ,ఎం.వి.ఆర్ యువసేన సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తీవ్ర తుపానుగా మారిన 'మాండూస్'



బంగాళాఖాతంలో ఏర్పడిన మాండూస్ తుపాను మరింత బలపడి తీవ్ర తుపానుగా మారింది. ఇది ప్రస్తుతం తమిళనాడులోని కారైక్కాల్ కు తూర్పు ఆగ్నేయంగా 420, చెన్నైకి తూర్పు ఆగ్నేయంగా 520 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది.

ఇది క్రమేపీ పశ్చిమ వాయవ్య దిశగా పయనించి తుపానుగా బలహీనపడుతుందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) వెల్లడించింది. 9వ తేదీ రాత్రి పుదుచ్చేరి, శ్రీహరికోట మధ్య తీరాన్ని దాటే అవకాశం ఉందని పేర్కొంది. మహాబలిపురం వద్ద భూభాగంపై ప్రవేశిస్తుందని వివరించింది. గడచిన 6 గంటలుగా ఈ తీవ్ర తుపాను గంటకు 12 కిమీ వేగంతో కదులుతోంది.

దీని ప్రభావంతో నేడు ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, ఏపీ దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు, రేపు, ఎల్లుండి భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ వివరించింది. కొన్ని ప్రాంతాల్లో అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది.

సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, మత్స్యకారులు ఈ నెల 10వ తేదీ వరకు వేటకు వెళ్లరాదని హెచ్చరించింది.



# సిఎం ప్రైజ్ మనీ కప్ ద్వారా క్రీడలకు ప్రోత్సాహం



**విజయనగరం:** సిఎం ప్రైజ్ మనీ కప్ ద్వారా, ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహనరెడ్డి క్రీడలకు ఎంతో ప్రోత్సాహాన్ని అందిస్తున్నారని డిప్యుటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. ప్రైజ్ మనీ కోసం ప్రభుత్వం రూ.50లక్షలను కేటాయించినట్లు తెలిపారు. జోనల్ స్థాయి సిఎం ప్రైజ్‌మనీ కప్ బ్యాడ్మింటెన్ పోటీలను స్థానిక డిఎస్ఏ ఇండోర్ స్టేడియంలో, గురువారం కోలగట్ల ప్రారంభించారు. క్రీడాకారుల వందనాన్ని స్వీకరించారు. ఈ పోటీల్లో విజయనగరం, విశాఖపట్నం, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం, అనకాపల్లి, పాడేరు తదితర జిల్లాల క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారు.

క్రీడా పోటీలను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించిన అనంతరం కోలగట్ల మాట్లాడుతూ, ప్రభుత్వం క్రీడా రంగానికి అత్యధిక ప్రాధాన్యత నిస్తోందని అన్నారు. సిఎం ప్రైజ్‌మనీ కప్ ద్వారా కబడ్డీ, బ్యాడ్మింటెన్, క్రికెట్, వాలీబాల్ క్రీడల్లో జిల్లా స్థాయి, జోనల్ స్థాయి, రాష్ట్ర స్థాయి పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తమ ప్రతిభను నిరూపించుకోడానికి ఇది రాష్ట్రంలోని క్రీడాకారులకు సువర్ణావకశామని పేర్కొన్నారు. క్రీడలతో శారీరక ధారుఢ్యంతోపాటు, మానసిక వికాశం కూడా కలుగుతుందని చెప్పారు. క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడంతోపాటు, ఉద్యోగాల్లో క్రీడాకారుల కోటాలను కూడా భర్తీ చేస్తూ, క్రీడాప్రతిభ ఉన్నవారికి అన్ని రకాలుగా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని చెప్పారు. క్రీడాకారులు గెలుపోటములకు అతీతంగా క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని సూచించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా అత్యుత్తమ ప్రతిభను చూపించి, జిల్లాకు, మన జోన్‌కు మంచిపేరు తేవాలని కోలగట్ల ఆకాంక్షించారు. జగనన్న క్రీడా సంబరాల బ్రోచర్‌ను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో ఛీఫ్ కోచ్ అప్పలనాయుడు, విజయనగరం బ్యాడ్మింటెన్ అసోసియేషన్ కార్యదర్శి కుసుమ బచ్చన్, సిటీ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ విఎస్ ప్రసాద్, క్రీడా సంఘాల నాయకులు ఎంబికె, రమణ, శ్రీను, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కుదిరితే మళ్లీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లా ఉండాలి



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ విభజనపై వైసీపీ ముఖ్య నేత ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కుదిరితే మళ్లీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లా ఉండాలన్నదే తమ పార్టీ విధానమని హాట్ కామెంట్స్ చేశారు.

సమైక్య రాష్ట్రాన్ని వైసీపీనే గట్టిగా కోరుకుందని సజ్జల రామకృష్ణారెడ్డి గుర్తు చేశారు. తాము ఎప్పుడూ ఉమ్మడి రాష్ట్రానికే మద్దతు ఇస్తామని తెలిపారు. కుదిరితే మళ్లీ ఆంధ్రప్రదేశ్ ఉమ్మడిగా కలిసి ఉండాలన్నదే తమ విధానమని హాట్ కామెంట్స్ చేశారు. ఆంధ్రప్రదేశ్ మళ్లీ కలవడానికి ఏ వేదిక దొరికినా తమ పార్టీ తమ ప్రభుత్వం దానికే ఓటు వేస్తుందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కానీ ఇప్పుడది సాధ్యమయ్యే పనేనా అని సజ్జల వ్యాఖ్యానించారు.

తాజాగా రాజమండ్రి ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ చేసిన వ్యాఖ్యలపై సజ్జల ఆగ్రహం వ్యక్తం చేశారు. కావాలనే జగన్పై ఉండవల్లి అరుణ్ వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. సీఎం జగన్ ఏపీ ప్రయోజనాలను పట్టించుకోవడం లేదని రాష్ట్ర ప్రయోజనాలను వదిలేశారని ఇలా అయితే జగన్ రాజకీయంగా గట్టి దెబ్బతినడం ఖాయమని ఉండవల్లి అరుణ్కుమార్ డిసెంబర్ 7న సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.అంతేకాకుండా రాష్ట్ర విభజన గురించి వదిలేయండని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిందంటూ ఉండవల్లి ఆరోపించారు. ఎవరి ప్రయోజనాల కోసం ఈ అఫిడివిట్ వేశారని నిలదీశారు. ఏపీకి జరుగుతున్న అన్యాయంపై మాట్లాడటానికి జగన్ ఎందుకు భయపడుతున్నారని ఉండవల్లి ప్రశ్నించారు. పోరాటం చేసే జగన్ ముఖ్యమంత్రి అయ్యారని ఇప్పుడు ఆ విషయాన్ని పూర్తిగా విస్మరిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏపీ కోసం పోరాటం చేయకపోతే జగన్ రాజకీయ జీవితం ఇంతటితో ముగిసినట్లేనని అన్నారు.ఈ నేపథ్యంలో ఉండవల్లి అరుణ్ కుమార్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చిన సజ్జల.. జగన్ ఎప్పుడూ ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాల కోసమే పోరాడుతున్నారన్నారు. అందుకోసం వచ్చిన ఏ అవకాశాన్నీ తాము వదులుకోబోమన్నారు.

# కలెక్టర్ జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** గురువారం రాష్ట్ర స్థాయి అధికారులు ఆరోగ్యం, పట్టాల పంపిణీ, నాడు-నేడు, భవనాల నిర్మాణం, నరేగా పనులు, ఎం.పి.ఎఫ్.సి ( మల్టీ పర్పస్ ఫెసిలిటీ సెంటర్స్ ) గోడౌన్ల నిర్మాణం అంశాలపై జిల్లా కలెక్టరు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో విజయవాడ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం .టి. కృష్ణబాబు, కమీషనరు జె. నివాస్ సమీక్ష నిర్వహిస్తూ వై.ఎస్.ఆర్. గ్రామ ఆరోగ్య ఆసుపత్రి భవనాల నిర్మాణాలు పూర్తిచేయాలన్నారు. యుక్తవయస్సు బాలికలు, గర్భిణీలలో రక్తహీనత రాకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన మందులు అందించాలన్నారు. శిశువులలో బరువు తక్కువ ఉన్నవారిని గుర్తించి వారికి పౌష్టికాహారం, మందులు అందించాలన్నారు.

విద్యాశాఖ కమీషనరు సురేష్ కుమార్ పాఠశాలలు, నాడు నేడు పనులకు సంబంధించి సమీక్ష నిర్వహిస్తూ ఫేజ్ 3లో మంజూరైన పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. విద్యార్థులకు బూట్లు, యూనిఫారం కొలతలను నిర్దేశించిన నమూనాలో సేకరించి, సంబంధిత యాప్ నందు నమోదు చేయాలన్నారు.

జగనన్న శాశ్వత భూహక్కు, మరియు భూ రక్ష ( రి సర్వే) లో భాగంగా మ్యుటేషన్ల పనులు వేగవంతం చేయాలని సిసిఎల్ఏ కమీషనర్ సాయి ప్రసాద్ ఆదేశించారు. జగనన్న శాశ్వత భూహక్కు, మరియు భూ రక్ష ( రి సర్వే) ప్రగతిపై వివిధ జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా భూపరిపాలన కమీషనర్ సాయి ప్రసాద్ మాట్లాడుతూ మ్యుటేషన్లు, పట్టాలకు సంబంధించిన పనులు వేగవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు. రీసర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సాంకేతిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవాలన్నారు. వివాదాలు లేని భూరికార్డుల రూపకల్పనకు ప్రభుత్వం ఆధునిక పరిజ్ఞానంతో భూసర్వే పనులను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి గడువులోపల రీసర్వే కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు.

పంచాయతీరాజ్ శాఖ కమీషనరు గిరిజా శంకర్ నిర్మాణంలో గల భవనాల నిర్మాణ పనులు పురోగతి, నరేగా పనులు, శానిటేషన్ పనులపై సమీక్ష నిర్వహించారు.

సహకార శాఖ కమీషనర్ అహ్మద్ బాబు సమీక్ష నిర్వహిస్తూ రాష్ట్రంలో ఫేజ్ - 3 క్రింద నిర్మించనున్న ఎం.పి.ఎఫ్.సి ( మల్టీ పర్పస్ ఫెసిలిటీ సెంటర్స్ ) గోడౌన్ల లక్ష్యాలను సాధించాలని సంయుక్త కలెక్టర్లను ఆదేశించారు. స్థల సేకరణలో సమస్యలుంటే వాటిని తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కొత్త జిల్లాల్లో నిర్మించబోయే బిఎంసి, ఎఎంసి యూనిట్లకు సంబంధించిన స్థలాలను కూడా గుర్తించి వివరాలను సాధ్యమైనంత త్వరగా సమర్పించాలని ఆదేశించారు. జిల్లాల నుండి వచ్చే సమాచారాన్ని అనుసరించి తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ జిల్లాలో జరుగుచున్న పనుల పురోగతి, లక్ష్యాల సాధన గురించి ఉన్నతాధికారులకు వివరించారు.

ఈ సమీక్షా సమావేశంలో జాయింటు కలెక్టరు ఒ. ఆనంద్, పోజెక్టు అదికారి పి.విష్ణు చరణ్, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.జి.కృష్ణాజి, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.రఘురాం, జిల్లా విద్యా శాఖ అధికారి డా. ఎస్.డి.వి.రమణ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, గ్రామ, వార్డు సచివాలయాల సమన్వయ అధికారి వి.చిట్టి బాబు, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి జి.వరహాలు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు అవినీతికి తావులేకుండా పనిచేయాలి



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** బడుగుబలహీన వర్గాల ప్రజలకు ఆహార భద్రత కల్పించేందుకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న పథకాలు, కార్యక్రమాల అమల్లో అధికారులు పారదర్శకంగా, జవాబుదారీతనంతో అవినీతికి తావులేకుండా పనిచేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార కమిషన్ ఛైర్మన్ చిత్తా విజయ్ ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ వివేకానందహాల్‌లో విజయ్ ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన ఆహార కమిషన్ సమన్వయ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. రెండు రోజుల పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో చేసిన తనిఖీల్లో గుర్తించిన అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా విజయ్ ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి తనకు ఓ గొప్ప బాధ్యత అప్పగించారని.. ఆ మేరకు కమిషన్ క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ లోపాలను గుర్తిస్తూ సరిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జాతీయ ఆహార భద్రత చట్టం-2013కు లోబడి రాష్ట్ర ఆహార కమిషన్ పనిచేస్తోందని.. ఈ ఏడాది మార్చిలో కమిషన్ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ఇప్పటి వరకు 491 చోట్ల తనిఖీలు చేసినట్లు వివరించారు. కాకినాడ జిల్లా పర్యటనలో 27 చోట్ల తనిఖీలు చేసినట్లు తెలిపారు. చౌక ధరల దుకాణాలు, మండల స్థాయి స్టాక్ పాయింట్లు, ఎండీయూ వాహనాలు, పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలను సందర్శించినట్లు వెల్లడించారు. అదే విధంగా ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన పథకం అమలుతీరునూ పరిశీలించినట్లు తెలిపారు. అంతా బాగున్నప్పటికీ చిన్నచిన్న లోపాలను గుర్తించామని.. వాటిని సరిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ లక్ష్యాల మేరకు లబ్ధిదారులకు సేవలందించి జిల్లాను ముందు వరుసలో నిలిపేందుకు కృషిచేయాలన్నారు. రక్త హీనత, సూక్ష్మ పోషకాల లోపాలను అధిగమించేందుకు ఉపయోగపడే ఫోర్టిఫైడ్ బియ్యంపై విద్యార్థులకు అవగాహన కల్పించి, జగనన్న గోరుముద్ద పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. ఏవైనా ఫిర్యాదులు వస్తే సక్రమంగా పరిష్కరించాలని సూచించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ సరుకుల పంపిణీ, అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహార పంపిణీ, పాఠశాలల్లో జగనన్న గోరుముద్ద పథకం అమలు, సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో పౌష్టికాహారం పంపిణీ, పీఎంఎంవీవై పథకాలపై కమిషన్ దృష్టిసారిస్తోందని.. అవకతవకలకు పాల్పడిన అధికారులపై చర్యలకు ఉన్నతాధికారులకు సిఫార్సు చేయడం జరుగుతుందన్నారు. జరిమానాలు కూడా విధించనున్నట్లు తెలిపారు. పథకాలు, కార్యక్రమాలకు సంబంధించి ఎవరైనా 9490551117 వాట్సప్ నంబరుకు ఫిర్యాదు చేయొచ్చని సూచించారు. 155235 టోల్‌ఫ్రీ నంబరు కూడా అందుబాటులో ఉందని విజయ్ ప్రతాప్‌రెడ్డి వెల్లడించారు.

కమిషన్ సభ్యులు జె.కృష్ణకిరణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆహార కమిషన్ తో బాధ్యతాయుతంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో ఎండీయూ వాహనాల ద్వారా రేషన్ సరుకులను కార్డుదారులకు ఇళ్ల వద్దే అందిస్తున్నట్లు తెలిపారు. ఓ బాధ్యతాయుత స్థానాన్ని తనకు అప్పగించిన గౌరవ ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల ఫలాలు లబ్ధిదారులకు సరిగా అందేలా కమిషన్ కృషిచేస్తోందని కృష్ణకిరణ్ పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ మాట్లాడుతూ ఆహార కమిషన్ సూచనలు, సలహాల మేరకు జిల్లాలో ఆహార పంపిణీ వ్యవస్థలు మరింత సమర్థవంతంగా పనిచేసేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఫోర్టిఫైడ్ రైస్‌పై అందరిలో అవగాహన కల్పించనున్నట్లు జాయింట్ కలెక్టర్ వెల్లడించారు. సమన్వయంతో పనిచేసి జిల్లాను ముందు వరుసలో నిలిపేందుకు కృషిచేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో డిప్యూటీ డైరెక్టర్ పి.సురేష్, సివిల్ సప్లయ్స్ డీఎం డి.పుష్పమణి, డీఎస్‌వో డి.చాముండేశ్వరి, ఐసీడీఎస్ పీడీ కె.ప్రవీణ, పౌర సరఫరాలు, విద్య, ఐసీడీఎస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పుస్తకం స్నేహితుడితో సమానం

## నగర సీపీ శ్రీకాంత్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పుస్తకం మంచి స్నేహితుడుతో సమానమని, ప్రతి ఒక్కరూ మంచి పుస్తకాన్ని ఎంచుకోవాలని విశాఖ నగర పోలీస్ కమిషనర్ శ్రీకాంత్ అన్నారు. విశాలాంధ్ర విశాఖ 21 వ పుస్తక మహోత్సవంను గురువారం ఉదయం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సీపీ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతిఒక్కరు పుస్తక పఠనం పట్ల ఆసక్తి పెంచుకోవాలని, పుస్తకం మంచి స్నేహితుడితో సమానం అని, పుస్తక పఠనం ద్వారా విజ్ఞానం పెంపు సాధ్యపడుతుందని అన్నారు. డిజిటల్ పఠనం కంటే సాధారణ పుస్తక పఠనం ఎంతో శ్రేయస్కరం అని అన్నారు. పిల్లలకు పుస్తకాలు చదవడం అలవాటు చేయాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. వేలాది రకాల పుస్తకాలు ఓకే వేదికపై లభ్యమవడం విశాఖ నగర వాసులకు ఎంతో సౌలభ్యం అని ప్రత్యేకంగా సాహిత్య విస్తరణకు విశాలాంధ్ర చేస్తున్న కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

కార్యక్రమంలో అరసం రాష్ట్ర కార్యదర్శి ఉప్పల అప్పలరాజు, విశాలాంధ్ర బ్యూరో పి. రామకృష్ణ, బుక్ హౌస్ మేనేజర్ పి ఎ రాజు, సిబ్బంది మూర్తి, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ శక్తివంతమైన మహిళల్లో నిర్మలా సీతారామన్



ఫోర్బ్స్ తాజాగా విడుదల చేసిన ప్రపంచంలోని 100 మంది అత్యంత శక్తి వంతమైన మహిళల జాబితాలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నిలిచారు. ఈ జాబితాలో బయోకాన్ ఎగ్జిక్యూటివ్ ఛైర్‌పర్సన్ కిరణ్ మజుందార్-షా, నైకా వ్యవస్థాపకుడు ఫల్గుణి నాయర్ కూడా చోటు దక్కించుకున్నారు. అయితే ఈ వార్షిక జాబితాలో మొత్తం ఆరుగురు భారతీయ మహిళలు చోటు దక్కించుకోవటం గమనార్హం. నిర్మలా సీతారామన్ వరుసగా నాలుగోసారి జాబితాలో 36వ ర్యాంక్‌తో చోటు దక్కించుకున్నారు. నిర్మలా సీతారామన్ తర్వాత.. 72వ మజుందార్-షా, ఫాల్గుణీ నాయర్ 89వ స్థానంలో నిలిచారు. జాబితాలో హెచ్‌సీఎల్ టెక్ చైర్‌పర్సన్ రోష్నీ నాదర్ మల్హోత్రా 53వ స్థానంలో, సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా ఛైర్‌పర్సన్ మాధవి పూరి బుచ్, స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా ఛైర్‌పర్సన్ సోమ మండల్ కూడా ఉన్నారు.ప్రపంచ వ్యాప్తంగా..

జాబితాలో 39 మంది సీఈవోలు, 10 మంది దేశాధినేతలు, 11 మంది బిలియనీర్లు ఉన్నారు. వీరి మొత్తం ఆస్తుల విలువ దాదాపు 115 బిలియన్ డాలర్లుగా ఉంది. 59 ఏళ్ల వ్యాపారవేత్త ఫాల్గుణీ నాయర్ రెండు దశాబ్దాలుగా ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్‌గా పనిచేశారని, అనేక %బ్రూ%లకు నాయకత్వం వహించి.. అనేక మంది వ్యాపారవేత్తల కలలను సాకారం చేసుకునేందుకు సహకరించారని ఫోర్బ్స్ నాయర్ గురించి తెలిపింది. హెచ్‌సీఎల్ టెక్ అన్ని వ్యూహాత్మక నిర్ణయాల్లో 41 ఏళ్ల మల్హోత్రా కీలక పాత్ర పోషించినట్లు ఫోర్బ్స్ వెల్లడించింది. అదే విధంగా బుచ్ సెబీకి దేశంలోనే తొలి మహిళా ఛైర్మన్‌గా నియమితులయ్యారు.సెయిల్ విజయ ప్రయాణం.. సెయిల్ ఛైర్‌పర్సన్ సోమ మండల్ అరంగేట్రం తర్వాత మూడు రెట్లు వృద్ధి చెంది రూ.120 బిలియన్లకు చేరుకుంది. అదే విధంగా సెయిల్‌కు సారథ్యం వహించిన మొదటి మహిళగా మండల్ బాధ్యతలు చేపట్టి రికార్డు స్థాయిలో ఆర్థిక వృద్ధిని సాధించి చూపారు. పదవీకాలం ప్రారంభమైన మొదటి ఏడాదిలో కంపెనీ లాభం మూడు రెట్లు పెరగటం రికార్డుగా చెప్పుకోవాలి.

టాప్ స్థానాల్లో వీరే.. యూరోపియన్ కమీషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లేయన్ ప్రపంచంలోని 100 అత్యంత శక్తివంతమైన మహిళల జాబితాలో అగ్రస్థానంలో నిలిచారు. ఉక్రెయిన్ యుద్ధ సమయంలో నాయకత్వం వహించినందుకు, కొవిడ్-19 మహమ్మారిని ఎదుర్కోవడానికి చేసిన కృషికు ఆమె ఆ స్థానాన్ని అందుకున్నారు. యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ ప్రెసిడెంట్ క్రిస్టీన్ లగార్డ్ లిస్ట్ లో రెండో స్థానంలో ఉండగా, అమెరికా వైస్ ప్రెసిడెంట్ కమలా హారిస్ మూడో స్థానంలో నిలిచారు. ఇరాన్‌కు చెందిన జినా మహ్సా అమిని జాబితాలో మరణానంతరం 100వ స్థానంలో నిలిచారు.

# ఏయూను సందర్శించిన ఆస్ట్రేలియా ప్రతినిధి

## పరస్పర సహకారంపై చర్చ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని ఆస్ట్రేలియా ప్రభుత్వ ఆస్ట్రేలియన్ ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ కమీషన్ ట్రేడ్-ఇన్వెస్ట్‌మెంట్ డైరెక్టర్ (సౌత్ ఏషియా) కె.సంతోష్ గురువారం ఉదయం సందర్శించారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి సమక్షంలో ఏయూ అధికారులతో సమావేశమయ్యారు. ఆస్ట్రేలియాతో సంయుక్తంగా కలసి పనిచేయడం, పరస్పర సహకారం తదితర అంశాలపై చర్చించారు. అనంతరం ఏయూ తరపున సంతోష్‌ను సత్కరించారు. కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఐపిఆర్ చెయిర్ డాక్టర్ హనుమంతు పురుషోత్తం, అంబేద్కర్ చైర్ డాక్టర్ ఎం.జేమ్స్ స్టీఫెన్, ఏయూ ఇంక్యుబేషన్ సెంటర్ సిఈఓ రవి ఈశ్వరపు తదిరతులు పాల్గొన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.